www.suryaa.com
సూర్య
వైఎస్ఆర్ కడప / అన్నమయ్య
05 ఆదివారం, మే 2024 పేజీలు: 08

# మనభూమి పైన జగన్ ఫోటో ఏంటి..!

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి



సింహాద్రిపురం. మేజర్‌న్యూస్: మనభూమి పైన జగన్ ఫోటో ఏంటి మన భూములు లాక్కునే ఈ చట్టాన్ని టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తుందని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి అన్నారు. శనివారం పులివెందుల నియోజకవర్గం సింహాద్రిపురం మండల కేంద్రంలో పులివెందుల టీడీపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బీటెక్ రవి అయన సతీమణి లత రెడ్డి, కుమారుడు రామ్ రెడ్డి, సోదరులు మారెడ్డి జయ భరత్ రెడ్డి, మారెడ్డి జోగిరెడ్డి టీడీపీ సీనియర్ నేత అజ్జుగుట్టు రఘునాథరెడ్డి ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసే బాబుని మళ్ళీ తెచ్చుకుందాం అని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నినదిస్తున్నారని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపి కూటమి అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా టీడీపీ మండల ఇన్‌చార్జీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజంపేటలో

# టిడిపి జెండాను రెపరెపలాడిస్తాం





- టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్
- హత్య రాజకీయాలను యువత ప్రోత్సహించవద్దు
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తాం
- ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే అన్నమయ్య బాధితులకు న్యాయం చేస్తాం
- అన్నమయ్య ప్రాజెక్టును పునర్ నిర్మాణాన్ని చేస్తాం
- యువ గళం పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలు నేరుగా తెలుసుకున్నాను
- యువతతో మాట్లాడేందుకే రాజంపేటకు వచ్చా
- అధికారంలోకి వచ్చేది కూటమి ప్రభుత్వమే..

రాజంపేట మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ హత్య రాజకీయాలకు దూరంగా ఉంటుందని, యువత కూడా అలాంటి రాజకీయాలను ప్రోత్సహించరాదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు తెలియజేశారు. శనివారం రాజంపేట పట్టణంలోని విద్యానగర్ లో ఏర్పాటు చేసిన యువగళం బహిరంగ సభలో నారా లోకేష్ బాబు యువతతో ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనంగా ఓటు హక్కు పొందిన యువతతో ముఖాముఖి కార్యక్రమంలో ద్వారా లోకేష్ బాబు పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి లోకేష్ మాట్లాడుతూ వైయస్సార్సీపి అడ్డగోలు విధానాల వల్ల రాష్ట్రానికి పరిశ్రమలు రాక, ఉన్న పరిశ్రమలు సైతం ఇతర ప్రాంతాలకు తరలి యువత నిరుద్యోగులుగా మిగిలారని, గంజాయి, డ్రగ్స్‌కు అలవాటు పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకున్నారని ఆరోపించారు. టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ పాలకుల వలన రాజంపేట నియోజకవర్గం అన్ని విధాల వెనకబడిందని, ఇసుకాసురుల ధన దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు తెగిపోయి వందల కుటుంబాలు వీధిన పడ్డాయని అన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు వరద బాధితులను తాము అన్ని విధాల ఆదుకుంటామని, ప్రభుత్వం ఏర్పడిన వంద రోజులలోనే అన్నమయ్య ప్రాజెక్టు పునర్నిర్మాణానం ప్రారంభిస్తామని తెలిపారు. యువగళం పాదయాత్ర ద్వారా ప్రజలతో మమేకమై నేరుగా వారి కష్టనష్టాలు తెలుసుకున్నానని, రానున్న ఉమ్మడి ప్రభుత్వంలో కుల, మత, వర్గ, ప్రాంత బేదాలు చూపకుండా అన్ని వర్గాల వారిని ఆదుకుంటామని, ప్రజలకు సమన్యాయం చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం కొనసాగిస్తూనే అభివృద్ధికి బాటలు వేస్తామని అన్నారు. రాజంపేట నియోజకవర్గంలో యువతతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకునేందుకే వచ్చానని, ఎవరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని, రాష్ట్రంలో రానున్నది టిడిపి ప్రభుత్వమేనని, రాజంపేట నియోజకవర్గంలోనూ టిడిపి జెండా రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తం చేశారు. 4లో

# రాష్ట్రంలో ఎగిరేది టిడిపి జెండానే

## మంచి జరగాలంటే టిడిపి రావాలి - ప్రతి నాయకుడు కార్యకర్త టిడిపి ఆస్తి

## రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు జగన్మోహన్ రాజు

రాజంపేట, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోనూ రాజంపేటలోనూ ఎగిరేది టిడిపి జెండానే అని, పార్టీలోని ప్రతి నాయకుడు కార్యకర్తను విలువైన ఆస్తిగా భావించి వారికి అండగా నిలిచే ఏకైక పార్టీ టిడిపి అని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు తెలియజేశారు. శనివారం నందలూరు మండలంలో ఇంటింటా ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. నందలూరు మండలం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ కుమ్మర పల్లెలో ఇంటింటా ప్రచారంలో పాల్గొని రాజంపేట ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రహ్మణ్యం ని సైకిల్ గుర్తుపై ఓటు వేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగినది. అలాగే ఎన్డీఏ పార్లమెంట్ ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ని పువ్వు గుర్తుకు ఓటేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు ఎన్ని చెప్పినా టిడిపి కార్యకర్తల పార్టీ అని, ఎంతోమంది కార్యకర్తలు నాయకులు ఎదిగిన పార్టీ అని, ప్రస్తుతం రాష్ట్రానికి టిడిపి పాలనలో చంద్రబాబు నాయకత్వం ఎంతో అవసరమని, రాజంపేటలో సుగవాసి బాలసుబ్రమణ్యం అఖండ మెజార్టీతో విజయం సాధిస్తారని, అందుకు ప్రతి నాయకుడు కార్యకర్త చిత్తశుద్ధితో పనిచేసి ,13వ తారీకు వరకు కష్టపడి పని చేస్తే భవిష్యత్తు బంగారమయ్యేమవుతుందని ఆయన తెలియజేశారు.



రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను గెలిపించుకొని చంద్రబాబు నాయుడు ని సీఎం చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా, ఎవరు ఏమి మాట్లాడినా టిడిపి నాయకులను ప్రలోభాలు 4లో

# జేసీ రెడ్డి గెలుపు కోసం

## సతీమణి కల్పన, తండ్రి నారాయణరెడ్డి, సోదరుడు శివారెడ్డిలు విస్తృత ప్రచారం



ములకలచెరువు, మేజర్‌న్యూస్ : తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఎన్డీఏ ఉమ్మడి తెలుగుదేశం అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి గెలుపు కోసం అభ్యర్థి జయచంద్రారెడ్డితోపాటు ఆయన సతీమణి కల్పనారెడ్డి, తండ్రి నారాయణరెడ్డి, సోదరుడు శివారెడ్డిలు తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తల సహకారంతో ప్రచార హెూరు ఉధృతం చేశారు. శనివారం ఉదయం దాసరిపల్లి జయచంద్ర రెడ్డి, జనసేన ఇన్‌చార్జ్ సాయినాథ్‌లు కురబలకోట మండలం తెట్టు పంచాయతీతోపాటు ఎర్రబల్లి, సంధి రెడ్డి గారి పల్లి, కనసానివారిపల్లె, చింతమాకులపల్లి, బి.కొత్తకోట మండలం కోటా ఊరు, బండారు వారి పల్లి పంచాయతీలలో సుడిగాలి పర్యటన చేశారు.

# వైసీపీ గెలుపుతో యధావిధిగా సంక్షేమ పథకాలు

## వైఎస్ భారతి రెడ్డి



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల లో గెలుపే ధ్యేయంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి పులివెందుల ఇస్లాంపురంలో ఇంటింటి ప్రచారాన్ని శనివారం నిర్వహించారు. వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి ఆమె ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో వైఎస్ భారతి రెడ్డికి వైఎస్ఆర్సీపీ అభిమానులు ఓటర్లు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం ప్రజలకు చేసినటువంటి పథకాలను గురించి వివరిస్తూ మళ్ళీ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైయస్ అవినాష్ రెడ్డిలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పులివెందుల ఓటర్లను కోరారు. మళ్లీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే సంక్షేమ పథకాలన్నీ యధావిధిగా కొనసాగుతాయని ఈ సంక్షేమ ఫలితాలను ప్రతి పేదవారికి అందిస్తామని ఆమె అన్నారు. వైఎస్ఆర్సీపీ గెలుపు ఖాయమని మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి కొనసాగుతూ ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, కోఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు



వీరబల్లి మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గ వీరబల్లి మండలలో సంఘ వాండ్ల పల్లె గ్రామంలో టిడిపి రాజంపేట పార్లమెంటరీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శి కామిని సురేష్ కుమార్, బూత్ కన్వీనర్ కామిని వెంకటేశ్వర్లు, ముడిని సిద్ధయ్య, బుట్టా రామయ్య, పుల్లగూర బలరాం, కంటె చిన్న రెడ్డయ్య, సప్పిడి ఆంజనేయులు, వీరబల్లి ఆంజనేయులు పలు కుటుంబాలు టిడిపి పార్టీ పదవులకు రాజీనామా చేసి టీడీపీ నుంచి నేడు వైఎస్ఆర్ కాం గ్రెస్ పార్టీలోకి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాజంపేట నియోజక వర్గ వైసిపి యువనేత గాలివీటి విజయసాగర్ రెడ్డి(మదన్ రెడ్డి) వీరబల్లి మండల అధ్యక్షుడు గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి,మండల నాయకులు వీర నాగిరెడ్డి రాజంపేట నియోజక వర్గం వీరబల్లి మండలంలో ప్రతి వీధిలో తిరు గుతూ, ప్రతి గడప తొక్కుతూ ప్రతిఒక్కరితో సంప్రదించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానిస్తూ వారికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి సముచిత స్థానం కల్పిస్తామని వారికి భరోసానిస్తూ ధైర్యాన్నిచ్చిన రాజంపేట నియోజక వర్గ వైసిపి యువనేత గాలి వీటి విజయసాగర్ రెడ్డి(మదన్ రెడ్డి) కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ అమర్నాథ్ రెడ్డి ,ఎంపీటీసీ భాగ్యలక్ష్మి,సర్పంచు క్రిష్ణయ్య స్వామి, నరసింహులు,బ్రహ్మయ్య, వెంకట స్వామి, కన్వీనర్ అపరంజి, రామ్మోహన్, కామిని భాస్కర్ వీరబల్లి మండల నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలోకి వలసలు

రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట నియోజకవర్గం లోని వడ్డేపల్లి ఆకే పార్టీ అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకుల జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు బత్తల శ్రీరాములు ఆయనతోపాటు వడ్డెర వర్గం స్వచ్ఛందంగా వైసీపీలోకి చేరుతున్న టిడిపి నాయకులు కార్యకర్తలు వైఎస్ఆర్ సీపీలోకి చేరారు. టి డి పి శ్రేణులకు కండువా వేసి వైసిపి లోకి ఆహ్వానించిన ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి సోదరుడు ఆకేపాటి అనిల్ కుమార్ రెడ్డి ఏపీఐఐసీ డైరెక్టర్ తంబెల వేణుగోపాల్ రెడ్డి వైఎస్ఆర్సిపి పార్టీలోకి ఆహ్వానించారు.

# సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల జీవితాలకు భరోసా

## టిడిపి నాయకుల ముమ్మర ప్రచారం



నిమ్మనపల్లె,మేజర్ న్యూస్ : నిమ్మనపల్లి మండలం, రంగంవారి పల్లి పంచాయతీలో తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ఇంటింట ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారానికి ముఖ్యఅతిథిగా మదనపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకులు రాటకొండ బాబు రెడ్డి హాజరు కాగా, ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా కుమారుడు జునైద్ అక్బరి,రాటకొండ విష్ణు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి తెలుగుదేశం పార్టీకి షాజహాన్ బాషాకు సైకిల్ గుర్తుపై,బిజెపి అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె. వెంకటేష్ మాట్లాడుతూ రెడ్డి ఆత్మీయ సభ సమావేశంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కిరణ్‌కుమార్ రెడ్డికి ఓట్లు వేయద్దండని రెడ్లను ప్రేరేపించడం సబబు కాదని విమ ర్శించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక రెడ్లకు ఏమాత్రం విలువ లేకుండా పోయిందని తెలిపారు. మైనారిటీ ఆత్మీయ సమావేశంలో షాజహాన్ బాషాపైన చేసిన విమర్శలను తిప్పికొట్టారు. షాజహాన్ బాషా లౌకిక వాది అని మదనపల్లి బైపాస్ రోడ్డులో హిందూ దేవాలయానికి తన సొంత డబ్బులతో లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించారని, మైనారిటీ హక్కులకు భంగం కలిగినప్పుడు రోడ్ల మీద వచ్చి పోరాటం చేశాడని, బెంగళూరు బస్టాండు లో ముస్లిం మైనారిటీ వ్యతిరేక బిల్లులకు అనేక రోజులు నిరాహార దీక్ష చేపించింది షాజహాన్ బాషా అని గుర్తు చేశారు. కేంద్రంలో ప్రతి బిల్లుకు వైసిపి ఆమోదం తెలిపిందని, జగన్మోహన్ రెడ్డి మీద ఉన్న కేసులు నుండి తప్పించుకోవడానికి డ్రామాలకు తెరదీశారని విమర్శించారు. మహేష్ రెడ్డి మాట్లాడుతూ రెడ్లకు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చేసింది ఏమీ లేదన్నారు. ఇకనైనా విమర్శలు మాను కోవాలన్నారు. సమావేశంలో ఓబుల్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి జగనన్నతోనే సాధ్యం



వేంపల్లె మేజర్ న్యూస్: ఐదేళ్ల పాటు సంక్షేమ పాలన అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని మళ్లీ ఆదరించి పట్టం కట్టాలని నేతలు యువరాజ్ రెడ్డి, ఎస్వీ సతీష్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. శనివారం స్థానిక పులివెందుల రోడ్డు, కడప రోడ్డు, పాతహాలు వీధి, తొట్టివీధి, ఖతీఫ్ వీధి ముల్లావీధి, చాకలివీధి, పాతపేట తదితర ప్రాంతాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ, అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపిని గెలిపించాలని కోరారు. పులివెందుల అసెంబ్లీ అభ్యర్థి సిఎం వైఎస్ జగన్, కడప ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌కు అఖండ మెజార్టీ అందించాలని, ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కె.చంద్రఓబుల్ రెడ్డి, జేసిఎస్ కన్వీనర్ ఆర్.శ్రీనివాసులు, ఎంపిపి ఎన్.లక్ష్మి గాయిత్రీ, ఏపి సివిల్ సప్లయ్ సంస్థ డైరెక్టర్ షబ్బీర్ వలీ, హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఎంపిటిసిలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్ రెడ్డి, హబిబుల్లా, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 100 కుటుంబాలు వైసీపీలోకి చేరిక



రైల్వే కోడూరు మేజర్ న్యూస్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పార్టీలకతీతంగా చేసిన, చేస్తున్న నవరత్నాలకు ఆకర్షితులై, శుక్ర వారం రాత్రి కోడూరు మండలంలో శెట్టిగుంట పంచాయతీ లక్ష్మిగారిపల్లి అరుంధతివాడకు చెందిన సుమారు 100 కుటుంబాలు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి సగర్వముగా ఆహ్వానించారు. అనంతరం కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మీకు ఏ సమస్య వచ్చిన తెలిసిన వెంటనే మీ ముందు ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్ రెడ్డి, స్థానిక నాయకులు అంబటి మురళి, ఆధాం సాహెబ్,బత్యాల నంద గోపాల్, మహేష్, నగరిపాటి కోటేశ్వర, ఈశ్వరయ్య, నాగరాజు, వెంకటయ్య, సిద్దయ్య,మనెయ్య,బాబు, సంటి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుత్తా సమక్షంలో టీడీపీలో చేరిన 85 కుటుంబాలు



చెన్నూరు మేజర్ న్యూస్: ఎన్నికలు సమిపిస్తుండడంతో మండ లంలో వైఎస్ఆర్‌సీపీకి గుడ్‌బై చెప్పి టీడీపీలోకి వెళ్ళేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ పోతుంది. టీడీపీలోకి పెరుగుతున్న వరుస చేరికలతో మండలంలో చేరికల హోరు సైకిల్ జోరు అన్నట్లు ఉంది. శనివారం సాయంత్రం మండల సీని యర్ నాయకులు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పెదబల్లె ప్రతాప్ రెడ్డి తన అనుచరులతో కలిసి వైసీపీని వీడి కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పుత్తా నరసింహా రెడ్డి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన అనుచరులు,మైనార్టీలు దాదాపు 85 కుటుంబాలు టీడీపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి పుత్తా నరసింహా రెడ్డి పసుపు కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ సీఎం జగన్ దుష్టపాలన నుంచి రాష్ట్రాన్ని కాపడడ మే కూటమి లక్ష్యమన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే కమలాపురం నియో జకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడుపుతామ న్నారు. సంక్షేమం అమలు చేస్తూ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలంటే ఒక చంద్రబాబుతోనే సాధ్యమవుతుందన్నారు. జరగబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటేసి టిడిపిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు విజయ భాస్కర్రెడ్డి, శివారెడ్డి, బుజ్జన్న, జనసేన వేణుగోపాల్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, ముకుందా రెడ్డి, షబ్బీర్, చలపతి, రామకృష్ణారెడ్డి,గొర్ల పుల్లయ్య గారి శివారెడ్డి,మండల నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వంద కుటుంబాలు వైఎస్సార్‌సీపీలోకీ చేరిక

## పార్టీలోకి ఆహ్వానించిన యువరాజ్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: స్థానిక పాతహాలు వీధికి చెం దిన దాదాపు వంద కుటుం బాలు టిడిపిని వీడి వైఎస్ ఆర్సీపిలోకీ చేరాయి. శనివారం వైఎస్సార్‌సీపీ నేతలు ఎస్వీ సతీష్ కుమార్ రెడ్డి, రవి కుమార్ రెడ్డి, చంద్రఓబుల్ రెడ్డి, శ్రీనివాసులు, గాయత్రీల సమక్షంలో మాజీ ఉప సర్పంచ్ మునీర్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపి నేత యువరాజ్ రెడ్డి ఆ కుటుంబాలకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. షేక్షా, మస్తాన్, మహమ్మద్ అలీ, గఫార్, అజీజ్, యాకూబ్, బాబావలి, అబ్దుల్, జాఫర్, దర్బార్, ఆజాద్, ఫాజీల్, మాబాషా, ఎస్ జేబి కూల్‌డ్రింక్స్ జిన్నా, కుటుంబ సభ్యులు వైఎస్సాం సీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఐదేళ్ల కాలంలో ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన ఘనత సిఎం జగన్ దేనన్నారు. అందుకు ఆకర్షితులై పార్టీలోకి చేరడమైందన్నారు. మళ్లీ జగనన్న ముఖ్య మంత్రి అయితే మరింత సంక్షేమ, అభివృద్ధి జరుగుతుందన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ ఆర్సీపి విజయం సాధించడం తథ్యమని తెలిపారు.

# సామాజిక న్యాయం జగన్‌తోనే సాధ్యం

## ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కరుణాకర్ రెడ్డి



వేంపల్లె మేజర్ న్యూస్: సామా జిక న్యాయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యపడుతుందని ఓసి సంక్షేమ సంఘం జాతీయ అధ్య క్షుడు కరుణాకర్ రెడ్డి పేర్కొ న్నారు. శనివారం ఆ సంఘం ప్రతి నిధులతో కలిసి ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్‌ను సందర్శించారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పిం చారు. అక్కడ ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పుష్పగుచ్ఛాలు ఉంచి నమస్కరించు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సీపిదే ఘన విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా జగన్ ప్రజల గుండెల్లో నిలిచి పోయారని, అన్ని వర్గాల ప్రజలు భావిస్తున్నట్లు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను మోసగించాడానికి ఎన్నికల ప్రణాళిక పేరుతో సరికొత్త డ్రామాకు తెరతీశారన్నారు. ఈ కార్యక్రమంలో విధ్యార్థి విభాగం అధ్యక్షుడు జయవర్ధన్ రెడ్డి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు జీ.గోవింద్ రెడ్డి, సభ్యులు డాక్టర్ సుబ్బారెడ్డి, ప్రదీప్, కృష్ణయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
05 ఆదివారం, మే 2024

# చంద్రన్న పాలన ప్రజలకు అవసరం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ రాష్ట్రానికి చంద్రన్న పాలన అవసరమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, టిడిపి బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ అన్నారు. శనివారం మండలంలోని చౌరెడ్డి పల్లె, కల్లూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలు వైసీపీ 5 సంవత్సరాల పాలనలో జరిగిన నష్టాన్ని గమనించాలని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవ రెడ్డి మండల కన్వీనర్ బోడేల బాబుల రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ చదిపిరాళ్ల వేణుగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు చౌరెడ్డిపల్లె నుండి కట్టమిది రామకృష్ణారెడ్డి మోహన్ రెడ్డి కొండారెడ్డి రాజేష్ యాదవ్ రఘురామిరెడ్డి ఓబుల్ రెడ్డి ప్రతాప్ శివ రాము పుల్లయ్య రామిరెడ్డి, నిరంజన్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి బాలరాజు ఎల్లయ్య గొల్ల నరసింహరావు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీని మరోసారి ఆదరించండి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ ప్రతి ఇంటికి సంక్షేమం అందించిన వైసీపీని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే రాచ మల్లు శివప్రసాద్ రెడ్డి అన్న రాచమల్లు కిరణ్ కుమార్ రెడ్డి, వైఎస్సార్సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసిం హారెడ్డి, కౌన్సిలర్ పందిరి సరోజమ్మ, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్ రెడ్డి కోరారు. వారి ఆధ్వ ర్యంలో శనివారం ఒకటో వార్డు బొల్లవరం, బుడ్డాయపల్లిలో ప్రచారం నిర్వ హించారు. వైసీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయమని కోరారు. కార్యక్రమంలో నాయకులు గోనా ప్రభాకర్ రెడ్డి, పార్టీ కార్యకర్తలు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, మాజీ వాలంటీర్లు పాల్గొన్నారు

# 30 కుటుంబాలు టిడిపిలోకి చేరిక



పోరుమామిళ్ల మేజర్ న్యూస్:పోరుమామిళ్ల పట్టణంలోని ఐఎల్ రెడ్డి బిల్డింగ్స్ వీధిలో 30 కుటుంబాలకు చెందిన వైసిపి కార్యకర్తలు విజయమ్మ సమక్షంలో టిడిపిలోకి చేరారు మాజీ వార్డు మెంబర్ శివారపు నరసింహులు మరి కొంతమంది టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ మాట్లాడుతూ అధికార వైసీపీ విధానాలతో విసిగిపోయి ప్రజాస్వామ్యానికి పట్టం కట్టే టిడిపిలో చేరేందుకు వీరంతా సుమకత వ్యక్తం చేశారని ప్రస్తుతం పార్టీలో చేరిన వీరందరికీ టిడిపి తరపున సహాయ సహకారాలు అందుతాయని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్ సర్పంచ్ యనమల సుధాకర్ బిజ్జం భాష రామ సుబ్బారావు సీత వెంకటసుబ్బయ్య ఇమామ్ హుస్సేన్ రాంభూపాల్ రెడ్డి టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కంకి కొడవలితోనే రాజంపేట అభివృద్ధి



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట అభివృద్ధి చెందాలంటే ఈనెల 13వ తేదీన జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి బలపరిచిన సిపిఐ అభ్యర్థి బుక్కే విశ్వనాథ నాయక్‌ను అత్యధిక ఓట్లు వేసి వేయించి భారీ మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జల ఈశ్వరయ్య భవన నిర్మాణ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం పట్టణ కేంద్రంలోని మారుతి ప్రసన్న వద్ద భవన నిర్మాణ కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ టిడిపి, వైసిపి బూటకపు మేనిఫెస్టోతో ప్రజలు మోసపోవద్దని, కంకి కొడవలికి ఓటు వేస్తే అసెంబ్లీలో ప్రజా సమస్యలపై పోరాడే నాయకుడిని గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు గాలి చంద్ర, నియోజకవర్గ సహాయ కార్యదర్శి ఎమ్మెస్ రాయుడు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, సిపిఐ పట్టణ కార్యదర్శి సికిందర్ పాల్గొన్నారు.

# ఎన్డీఏ అభ్యర్థిని గెలిపించండి



పెద్దమండ్యం, మేజర్ న్యూస్, మే 4: పెద్దమండ్యం మండలంలో కేంద్రంలో శనివారం టిడిపి జనసేన, బిజెపి, ఉమ్మడి కార్యకర్త సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో గాని, దేశంలో గాని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే ఈ నెల 13వ తేదీ జరుగు ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థులకు ప్రతి ఒక్కరు ఓటు వేసి విజయానికి కృషి చేయాలని బిజెపి సీనియర్ నాయకుడు చల్లపల్లి నరసింహారెడ్డి, మరియు నల్లారి నిరుపకుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి సాధించలేదని ,ఎన్డీఏ అధికారంలోకి వచ్చిన వెంటనే హంద్రీనీవా నీళ్లు పెద్దమండలం మండలానికి కృషి చేశామని వారన్నారు, అందురు కలిచి కట్టుగాప్రతి ఇంటికి వెల్లి కార్యకర్తలు ఎన్డీఏ అభ్యర్థులైన రాజంపేట పార్లమెంటుకి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి బిజెపికి (కమలం) గుర్తు కు, తంబళ్లపల్లె నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దాసరిపల్లి జయచంద్ర రెడ్డి టిడిపి(సైకిల్ )గుర్తు కుఓట్లు వేసే విధంగా కరపత్రాల అందజేయాలని వా తెలిపారు. ఆ తర్వాత కలిచెర్ల కుచెందిన 8 మైనార్టీ కుటుంబాలు బిజెపి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు తంబళ్లపల్లి నియోజకవర్గంలో పారిశ్రాగం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడానికి మాజీ ముఖ్యమంత్రి రాజంపేట పార్లమెంటరీ బిజెపి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపుతారని నల్లారి నిరుద్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో శంకర్ రెడ్డి మండల టిడిపి అధ్యక్షుడు జిట్టా వెంకటరమణ, బిజెపి మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బిజెపి సీనియర్ నాయకుడు నారా నాగేశ్వర, టిడిపి నాయకులు వేణుగోపాల్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, బుసిరెడ్డి నాగేశ్వర్ రెడ్డి, గంగాధర సిద్దవరం ప్రసాద్, మహేష్, మనోహర్ నాయక్, పవకుమార్ యాదవ్, శేషావలి, నారాయణ, రెడ్డి భాష, బిజెపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, గంగిరెడ్డి, జనసేన నాయకులు శంకర, అసర్ఫ్, నాగూర్, మాజీ సర్పంచ్ వేమయ్య ,అధిక సంఖ్యలో బిజెపి టిడిపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీడీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ స్థానిక పట్టణంలోని స్థానిక అనిబి సెంట్ గ్రౌండ్, వైఎంఆర్ కాలనీలలో పార్క్ నందు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి ప్రచారం నిర్వహించారు. మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి వరదరాజుల రెడ్డిని, ఎంపీ అభ్యర్థి చదిపిరాళ్ల భూపేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సంధర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరించారు. ప్రొద్దుటూరు అభివృద్ధి పెద్దాయన వరదరాజుల రెడ్డితోనే సాధ్యం అని కావున ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో మార్తల సుధాకర్ రెడ్డి, నంద్యాల హరినాధ్ రెడ్డి, ఘంటసాల వెంకటేశ్వర్లు, రసూల్, గౌస్, బూతూరు వెంకట్రామిరెడ్డి, మాడెం సుధాకర్ రెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, వద్దిరెడ్డి రామమునిరెడ్డి, డి. మహమ్మద్ రఫీ, సుభాన్ బాషా, మీరావల్లి జయరామ్ రెడ్డి, శ్రీనివాసుల రెడ్డి పాల్గొన్నారు.

# ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గెలుపు కోసం రితీష్‌రెడ్డి ప్రచారం



బద్వేల్ మేజర్ న్యూస్ : గోపవరం కాలవ పల్లి పంచాయతీలో ఉమ్మడి అభ్యర్థి అయిన రోశన్న తరపున తెలుగు దేశం పార్టీ యువనేత రితీష్ రెడ్డి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అవ్వ తాతలకు 4000 పెన్షన్ వికలాంగులకు 6000 పెన్షన్ మీ ఇంటికి వచ్చి అందిస్తారని భరోసా ఇస్తూ, జగన్ వస్తే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ద్వారా మీ భూములను సైతం తన దగ్గర ఉంచుకుని మీకు ఎటువంటి హక్కులు లేకుండా చేయాలని చూస్తున్నారన్నారు 18 నుండి 65 సంవత్స రాల వరకు ప్రతి నాయకులకు నెలకు 1500 రూపాయలు ప్రతి కుటుంబానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని ప్రచారం చేశారు. కార్యక్రమంలో కాలవపల్లి సర్పంచ్ పసుపులేటి శ్రీనివాసులు, కాలవపల్లి వీరారెడ్డి, నాన్నబాల వెంకటేశ్వర్లు జనసేన నాయకుడు సురేంద్ర తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పసుపులేటి రమణయ్య టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



చెన్నూరు మేజర్ న్యూస్: 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్అర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసీపీ తరపున పోటీ చేయుచున్న ఎంపీ అవినాష్ రెడ్డికి, తనకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వైసీపీ కమలాపురం శాసనసభ అభ్యర్థి పి.రవీంద్ర నాథ్ రెడ్డి చెన్నూరు ప్రజలను అభ్యర్థించారు.శనివారం మండలంలోని చెన్నూరు గ్రామ పంచాయతీలో 6,7,8,9,10,11,12 వార్డులలో ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన గడప గడపకు వెళ్లి కుల, మతాలకు పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారుల అందాలంటే ఒక్క జగన్మోహన్ రెడ్డికే సాధ్యమవుతుందని కాబట్టి అబద్దపు హామీలను నమ్మి మోసపోకుండా అందరూ ఆలోచించి వచ్చే ఎన్నికల్లో మరో సారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో తనను గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మా రాజేంద్ర ప్రసాద్ రెడ్డి,ఎంపీపీ సురేష్ యాదవ్,జి.ఎన్.భాస్కర్ రెడ్డి,అర్ వి ఎస్ అర్,మధుసూదన్ రెడ్డి,అర్ ఎస్ అర్ చిన్నా,ముదిరెడ్డి సుబ్బారెడ్డి,దిలీప్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి,నిత్యపూజయ్య, రవిరెడ్డి, నిరంజన్ రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి అభ్యర్థిని గెలిపించండి

## యల్లటూరు శ్రీనివాస రాజు



ములకలచెరువు,మేజర్ న్యూస్,మే4: తంబళ్లపల్లె నియోజకవర్గం జనసేన పార్టీ పిఒసి ఇంజార్జ్ పోతుల సాయినాథ్ ఆహ్వానం మేరకు తంబళ్లపల్లెలో పర్యటించిన జనసేన పార్టీ రాజంపేట పార్లమెంటు సమన్వయకర్త యల్లటూరు శ్రీనివాస రాజు తంబళ్లపల్లి నియోజకవర్గంలో శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఎన్నికలలో ఎన్డీఏ కూటమి బలపరిచిన తంబళ్లపల్లె అసెంబ్లీ అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డిని మరియు రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని మనందరి సమిష్టి కృషితో అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని జనసేన పార్టీ బలంగా వున్న తంబళ్లపల్లె నియోజకవర్గం కావున ఎన్డీఏ అభ్యర్థుల గెలుపు నల్లేరు మీద నడకే అని జనసైనికులకు తెలిపారు. అనంతరం తంబళ్లపల్లె అసెంబ్లీ అభ్యర్థి దాసరిపల్లె జయచంద్రారెడ్డిని వారి కార్యాలయం లో మర్యాదపూర్వకంగా యల్లటూరు శ్రీనివాస రాజు కలిశారు.ఈ కార్యక్రమం లో టిడిపి అబ్జర్వర్ గురవారెడ్డి, జనసేన నాయకులు రామా శ్రీనివాస్, సురేంద్ర, పవన్ రెడ్డి, మనోహర్,నాగేంద్ర, సోము, నాని టిడిపి నాయకులు మనోహర్ నాయుడు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాలను తీర్చిన నాయకుడు జగన్

## కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ప్రజల కష్టాలను తీర్చిన నాయకుడు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి అన్నారు. మదనపల్లి నియోజకవర్గం వైకాపా ఎమ్మె ల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గెలుపు కోసం శనివారం కురవంక పంచాయతీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా వైకాపా ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ వైకాపా అధికారంలోకి వచ్చిన వెంటనే కరోనా విలయతాండవం చేసిందని, తద్వారా ఆర్థికంగా రాష్ట్రం పరిస్థితి దయనీయంగా మారిందన్నారు. అయి నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీలను చెప్పిన సమయానికి నెరవేర్చి వారి జీవితాల్లో ఆనందం నింపారన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్, ఎంపీ మిథున్ రెడ్డిలను అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పునీత్,బుల్లెట్ షఫీ, నవీన్, ఇమ్రాన్, కురువంక కుమార్, కైపు మోహన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## మరొకసారి జగనన్నను ఆశీర్వదించండి

**ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి**



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ : పోరుమామిళ్ల మండలం దమ్మనపల్లె గ్రామం నందు ఎమ్మెల్సీ డిసి గోవింద రెడ్డి ఎన్నికల ప్రచారం భాగంలో మాట్లాడుతున్న మరొకసారి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేలు శాసనసభ అభ్యర్తిగా దాసరి సుధమ్మ పింక్ కలర్ గల ఈవీఎంపై బ్యాలెట్ నమూనాలో సీరియల్ నెంబర్ (1) పై, కడప పార్లమెంట్ అభ్యర్థిగా వైయస్ అవినాష్ రెడ్డి వైట్ కలర్ గల ఈవీఎం పై బ్యాలెట్ నమూనాలో సీరియల్ నెంబర్(1) పై , వీరి ఇరువురికి ప్రతి ఒక్కరు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు వివరించారు. జగనన్న ప్రభుత్వంలో గడిచిన ఐదు సవంత్సరాల్లో అందించిన సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు ఇలాగే కొనసాగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని మరలా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పోతిరెడ్డి నాగార్జున్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వైస్ ఎంపీపీ సి.భాష, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, రాళ్లపల్లి నరసింహులు, ఎంపీటీసీలు ఇషాక్, గుర్రప్ప, వెంకటేశ్వర్లు, బాలుడు, శివయ్య, సూర్యప్రసాద్, తోట ప్రసాదు, తోటగంగయ్య, పేట సుబ్బయ్య, జెకె, పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, రవి చంద్రారెడ్డి, సంగా బ్రహ్మయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజంపేటలో రాష్ట్రంలో ఎగిరేది టిడిపి జెండానే

మొదటి పేజీ తరువాయి



పెట్టాలని చూసిన ఎటువంటి ఉపయోగం ఉండదని, టిడిపిని అడ్డుకునేందుకు చేసే ప్రయత్నాలు ఏవి ఫలించవని, చిత్తశుద్ధితో పనిచేసే నాయకులకు కార్యకర్తలకు టిడిపిలో కొదవ లేదని, రాజంపేటలో పసుపు జెండా ఎగరేవరకు విశ్రమించేది లేదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాజీ జడ్పిటిసి శివరామరాజు. నాగిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సమ్మెట శివ ప్రసాద్, టిడిపి నాయకులు తోట శివ, సుదర్శన్. హరి. పలువురు టిడిపి నాయకులు బిజెపి జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## చల్లా మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో అన్నదానం



ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్ : నిరుపేదలకు అన్నదానం చేయాలనే ధృడ సంకల్పంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిరన్వహిస్తున్నామని చల్లా మహేష్ యాదవ్ అన్నారు. స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాల్ వద్ద శనివారం సందర్భంగా చల్లా, మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో దాదాపు 980 మందికి బెల్లం పాయసం, మీ రైస్, దాల్చా, పెరుగన్నం, టమోట చన్ని రునికరమైన భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అన్నవానం నిర్వహించిన చల్లా మహేష్ను పలువురు ప్రజలు అభినందించారు.

# కూటమి అభ్యర్థికి ఓటెయ్యండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

**నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**

బద్వేలు, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికలలో కమలం గుర్తుకే ఓటు వేసి ఉమ్మడి అభ్యర్థి బొజ్జ రోషన్నను గెలిపించుకోవడం ద్వారా స్థానికంగా ఉన్న సమస్యలను సత్వరం పరిష్కరించుకునేందుకు చర్యలు తీసుకుంటామని కూటమి అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన బొజ్జ రోశన్న స్థానికులు అందరికీ అభివృద్ధి ఫలాలు అందజేసేందుకు కృషి చేస్తాడని ఆమె హామీ ఇచ్చారు. శనివారం విద్యానగర్ రిక్షా కాలనీలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్‌లు, ఇంటింటికి తాగునీరు వసతి తదితర ఆరు గ్యారెంటీలు చంద్రబాబు నాయుడు ప్రకటించాడని అదేవిధంగా కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ సర్కార్ సహకారంతో రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసే క్రమంలో ఓటర్లంతా కమలం గెలుపు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోశన్న మాట్లాడుతూ స్థానిక దళితులందరూ తనకు సన్నిహితులు బంధువులు అని భారీ సంక్షేమం కోసం కట్టుబడి ఉండడమే కాకుండా వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటానని పేర్కొన్నారు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువ నాయకుడు రితేష్ రెడ్డిల సహకారంతో రానున్న ఎన్నికలలో గెలుపొంది తన వంతు ప్రజాసేవ చేసుకుంటానని హామీ ఇచ్చారు తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుర్రంపాటి వెంగళరెడ్డి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర సహకారంతో అభివృద్ధిని పరుగులెత్తించవచ్చుని మురికివాడల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కేటాయించే నిధుల ద్వారా ఎస్సీ కాలనీలలో మౌలిక సదుపాయాల పరికల్పన అభివృద్ధి స్థానికులకు దొరుకుతుందని తెలిపారు ప్రస్తుత ప్రభుత్వంలో విద్యుత్తు కనెక్షన్ కోసం 30 వేల రూపాయలు చెల్లించవలసి వస్తుందని బడుగు బలహీన వర్గాలకు దళితులకు మైనార్టీలకు ఈ అంశం శక్తికి మించిన పనిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

**మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బొజ్జ రోషన్న లకు ఘనస్వాగతం**

ఎన్నికల ప్రచారంలో భాగంగా రిక్షా కాలనీకి వచ్చిన మాజీ ఎమ్మెల్యే



విజయమ్మకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. గతంలో విద్యానగర్ రిక్షా కాలనీ విజయమ్మ సొంత గ్రామమైన చిన్న కేశంపల్లె పరిధిలో ఉండేవి మున్సిపాలిటీ ఎలక్షన్లకు ఓటర్లతో విజయమ్మకు సన్నిత సంబంధాలు ఉన్నాయి అంతే కాకుండా ఉమ్మడి కూటమి అభ్యర్థిగా బరిలో నిలిచిన బొజ్జ రోశన్నకు ఈ ప్రాంతంలోని దళితులతో సంబంధ బాంధవ్యాలు ఉన్నాయి. ఈ ప్రాతిపదికన పూల మాలలతో శాలువాలతో తమ కాలనీకి వచ్చిన ఇరువురి నేతలను స్థానికులు ఘనంగా సన్మానించారు. టిడిపి నాయకులు ఎర్రగొల్ల గోపయ్య 19వ వార్డు ఇన్‌చార్జ్ సుబ్బరాయుడు పెంచలయ్య తదితర నాయకుల ఆధ్వర్యంలో 50 కి పైగా కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి కండువాలు కప్పుకున్నారు వీరందరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ హామీ ఇచ్చారు. పార్టీలో చేరిన వారంతా కమలం గుర్తుపై ఓటు వేసి తన గెలుపుకు సహకరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బొమ్మన విజయ్, టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు 19 వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## టిడిపి జెండాను రెపరెపలాడిస్తాం

మొదటి పేజీ తరువాయి

రాజంపేట నియోజకవర్గ యువతకు తాము అన్ని విధాల అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగువాసి బాలసుబ్రమణ్యం, పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు, సుగువాసి ప్రసాద్ బాబు,టీ. లక్ష్మీనారాయణ, నాగోతు రమేష్ నాయుడు, వేమన సతీష్, గన్నె సుబ్బనసయ్య, సుబ్రహ్మణ్యం నాయుడు, పోలీ శివకుమార్, జనసేన నాయకులు నల్లబోతుల మదన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జేసీ రెడ్డి గెలుపు కోసం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ టైటిలింగ్ చట్టం ద్వారా రైతులకు భూములు జగన్ ప్రభుత్వం కబ్జా చేస్తుందని రైతులు అప్రమత్తంగా అదేవిధంగా ఎన్‌డిఏ మేనిఫెస్టో ద్వారా సూపర్ సిక్స్ పథకాలు, విద్యార్థులకు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, ఎస్సీ, ఎస్టి, బిసి, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రవేశపెట్టారని ప్రతి ఒక్కరూ ఎన్ డి ఏ కూటమిని ఆదరించాలని ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా ఆయన సతీమణి కల్పనా రెడ్డి తంబళ్లపల్లె మండలం జుంజురపెంట, ఆర్.ఎన్. తాండ, కొట్టాల పంచాయతీలలో ముమ్మరంగా ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం కింద 1500, మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, పది లక్షల వరకు సున్నా వడ్డీ రుణం తో పాటు మేనిఫెస్టోలోని అంశాలను కరపత్రాల ద్వారా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు కల్పనా రెడ్డిని గజమాలతో కర్పూర హారతులతో ఘన స్వాగతం పలికారు. జయచంద్రారెడ్డి తండ్రి నారాయణరెడ్డి పెద్దమండెం మండలం సిద్దవరం పంచాయతీలోని గాజులపల్లి, మల్లయ్య గారి పల్లి, తంబళ్లపల్లి మండలంలోని కోటకొండ పంచాయతీలలో ఇంటింటి ప్రచారంతో సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన తంబళ్లపల్లి నియోజకవర్గం గత పాలకుల దోపిడీకి గురైందని తంబళ్లపల్లెను ఇసుక, మైనింగ్, ల్యాండ్ మాఫియా గా మారిపోయిందని ఇప్పటికైనా ప్రజలు మేలుకోవాలని పరాయి పాలన వద్దని మీకు అందుబాటులో మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జయ చంద్రారెడ్డి గెలిపించాలని కోరారు. జయ చంద్రారెడ్డి సోదరుడు శివారెడ్డి పెద్దతిప్ప సముద్రం మండలం వరికసువుపల్లి తోపాటు మండలంలోని పలు ప్రాంతాల లో అన్న గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా దోపిడీకి గురి కావడమే గాక అన్ని రంగాలలో పూర్తిగా వెనుకబడిందని విమర్శించారు. తంబళ్లపల్లె అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి ఎన్డీఏ లోని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయ చంద్ర రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## కడప ఎమ్మెల్యే అభ్యర్థి మాధవి రెడ్డి, ఎం.పి. అభ్యర్థి భూపేష్ రెడ్డిలను గెలిపించండి

**టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వివిఎస్ అమీర్ బాబు**



కడప సిటి మేజర్ న్యూస్: తెలుగు దేశం పార్టీ కడప అసెంబ్లీ అభ్యర్థి మాధవి రెడ్డి ఎం పి అభ్యర్థి సి భూపేష్ రెడ్డిలను గెలిపించాలని కోరుతూ శనివారం నగరంలోని 32 వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా అమీర్ బాబు మాట్లాడుతూ జనంలో ఉన్న ప్రజాదారణ చూసి కచ్చితంగా మళ్ళీ నారా చంద్రబా బు నాయుడు ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ముఖ్యమంత్రి అయితే ప్రతి ఇంటికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు మహిళలకు తల్లికి వందనం కింద ప్రతి ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి సంవత్సరానికి 15000 చొప్పున ఇవ్వడం జరుగుతుంది ప్రతి మహిళ ఎక్కడికి వెళ్లిన బస్సులలో ఆర్టీసీ చార్జీలు ఫ్రీ. నిరుద్యోగ భృతి కింద ప్రతి ఒక్క యువకునికి 3000 రూపాయలు, ఇవ్వడం జరుగుతుంది. వికలాంగులకు నెలకు 6000 పింఛను, వృద్ధులకు 4000 పింఛను ఇటువంటి మరెన్నో మంచి మంచి పథకాలు అన్ని మనకు రావాలంటే మళ్ళీ మనందరం తిరిగి నారా చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిని తప్పకుండా చేసుకోవాలని చెప్పి ఆయన ముఖ్యమంత్రి అయితేనే ఈ రాష్ట్రం గాడిన పడుతుంది అని చెప్పి వీరు మాట్లాడటం జరిగింది ..ఈ కార్యక్రమంలో..32 వ డివిజన్ ఇంచార్జ్ అమీద్ బుకరి, కడప తెలుగు యువత నగర అధ్యక్షులు మేకల వెంకటేష్ యాదవ్, కడప నగర ఉపాధ్యక్షులు ప్రముఖ న్యాయవాది లింగాల శివ శంకర్ రెడ్డి , రాష్ట్ర పద్మశాలి సాధికార కమిటీ మాస కోదండరాం, కడప నగర ప్రధాన కార్యదర్శి జల తోటి జయకుమార్ , ఎన్ ఆర్ ఐ రంతు, 6 వ డివిజన్ సీనియర్ నాయకులు ఇప్పర్ల నాగేంద్ర నాయుడు, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ, నరేంద్ర, నూర్ భాషా, శేషయ్య నాయుడు, తదితరులు పాల్గొన్నారు

# రోజు రోజుకిటిడిపికి పెరుగుతున్న ప్రజాదరణ

## ఇంటింటా ప్రచారంలో సువాసి ప్రసాద్ బాబు



వీరవల్లి మేజర్ న్యూస్ రాజంపేట నియోజకవర్గ పరిధి లోని వీరబల్లి మండ లంలో తెలియజేసిన పార్టీకి రోజురోజుకి ప్రజాదరణ పెరుగుతోంది. టిడిపి అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఆయన సోదరుడు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు వీరబల్లి మండలంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే శనివారం రోజు వీరబల్లి మండలం సానిపాయి గ్రామంలో ఇంటిం టా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగాసానిపాయి సర్పంచ్ ఆంజనేయులు ఆధ్వర్యం లో పలువురు తెలుగు దేశం పార్టీలోకి చేరారు వారికి టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం గ్రామంలోని టిడిపి నాయకులు కార్యకర్తల తో కలిసి అంచలవాండ్ల పల్లె, కుందేటి వాండ్లపల్లె, వంటిల్లు, హంసలపల్లె, బండకాడపల్లె, కృష్ణయ్య గారి పల్లె, బంగ్లా, నేతి గారి పల్లె , గుట్ట మీద పల్లె ,పడమర నగరి, రాచపల్లె, హరిజనవాడ, తూర్పునగిరి, కస్పా, తదితర ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి రాబోయే ఎన్నికలలో రాజంపేట టిడిపి అభ్యర్థి బాలసుబ్రమణ్యం సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు అలాగే రాజంపేట పార్లమెంట్ కూటమి అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డికి కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సానిపాయి మాజీ సర్పంచ్ నేతివెంకటరమణ, రాజంపేట పార్లమెంట్ నేత్ రమేష్ బాబు, నేతి రామ మోహన్, తెలుగుదేశం పార్టీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, సుగవాసి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి ప్రచారంలో విజయ జ్యోతి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ పోరుమామిళ్లలోని రంగాసముద్రం పంచా యతీలోని గిరి నగర్, రాఘవేంద్ర నగర్ వీధులలో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని బద్వేల్ నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే ఒక్కసారి విజయ జ్యోతి అనే నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అలాగే వైఎస్ షర్మిలారెడ్డి కి ఎంపీకి ఓటు వేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపా యలు, మహిళలకు 8333 ప్రతినెల ఇస్తుందన్నారు. గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు పింఛన్ 4000 రూపాయలు వికలాంగులకు 6000 ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు అన్వర్ , బి కోడూర్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు గురప్ప, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళల సర్వతోముఖాభివృద్ది టిడిపితోనే సాధ్యం



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ మహిళల సర్వతోముఖాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి అన్నారు. శనివా రం ఆయన మునిసిపాలిటీ పరిధి లోని 33, 24వార్డులు రామే శ్వరంరోడ్డు గురువయ్యతోట ప్రాంతాల నందు ఎన్నికల ప్రచారంలో పాల్గొ న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు నెలకు 1500, తల్లికి వందనం పేరుతో బడికి వెళ్లే పిల్లల తరపున తల్లికి సంవత్స రానికి 15,000, సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం మేనిఫెస్టోలో చేర్చిన టిడిపిని ఆదరించాలని పిలుపునిచ్చారు. రానున్న సార్వ త్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి వియస్ ముక్తియార్ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ మార్తల లక్ష్మిరెడ్డి, మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, నాయకులు బద్వేలి శ్రీనివాసులరెడ్డి బద్వేలి రవీంద్రారెడ్డి చల్లా రాజగోపాల్ యాదవ్ చల్లా రవి ఖలీల్ భరత్ సింహారెడ్డి రాజసింహారెడ్డి బద్వేలి రాజేంద్ర ప్రసాద్రెడ్డి నందం సీతారామయ్య నందం కుమార్ పోలంకి రాజారాం బసిరెడ్డి సుబ్బిరెడ్డి మార్కాపురం నాగలక్ష్మి బద్వేలి శ్రీధర్ రెడ్డి రఘునాధ్ రెడ్డి వడినర సింహారావు నాగమల్ల శంకర్ చిలకల కృష్ణారెడ్డి డాక్టర్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభివృద్ధి మా ధ్యేయం, ఎంపీ, ఎమ్మెల్యే



రైల్వే కోడూరు మేజర్ న్యూస్. రైల్వే కోడూరు పట్టణంలో నియోజకవర్గ కార్యకర్తల శ్రేయస్సు కోసం నిరంతరం రాజంపేట పార్లమెంటరీ నాయకులు, అభ్యర్థి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి శనివారం రాజ్ కన్వెన్షన్ కళ్యాణ మండపం నందు ఐదు మండలాలకు సంబంధించిన కార్యకర్తలు జేసిఎస్ సంబంధిత కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మరోమారు రైల్వే కోడూరు ప్రజలు తనని ఎంపీగా, ఎమ్మెల్యే కొరముట్లను గెలిపించాలని శిరసవంచి వేడుకుంటున్నట్లు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అన్నారు.అలాగే ఎవరైనా మనసులో వెలితి ఉంటే పక్కనపెట్టి ఐకమత్యంతో 13వ తేదిన జరగనున్న సార్వత్రిక ఎన్నికలలో పోలింగ్ నందు విరివిగా పాల్గొని ఇరువురిని గెలిపించాలని ఆయన ఆకాంక్షించారు . అదేవిధంగా ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకుని పది రూపాయలు సంపాదించుకొని ఇక్కడ రాజకీయాలు చేయడం సిగ్గుమాలిన విషయమని అన్నారు. ముఖ్యంగా దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ద్వారా ఆర్థికంగా లబ్ది పొంది కేవలం డబ్బుతో ఓట్లు కొనవచ్చునని ఉద్దేశంతో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి రైల్వేకోడూరులో కుటిల్ల రాజకీయాలు చేస్తున్నాడని, అతనికి పరిస్థితులు ఇక్కడ లేవని అన్నారు. మరొక నాయకుడు రాజంపేట నుండి టిక్కెట్టు లేకుండా ఉత్తుత్తి మాటలతో రైల్వే కోడూరు ప్రజలను మరోసారి మోసం చేయాలని ఉద్దేశంతో తొడలు తట్టడం మీసాలు తిప్పడం వంటివి చేస్తున్నాడని, రాజంపేట ప్రజలు సరైన తీర్పుతో అక్కడి నుండి కోడూరు కి పారిపోయి వచ్చాడని ఈ విషయాన్ని ఆ నాయకుడు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన కుటుంబాన్ని విమర్శిస్తే పుట్టగతులు ఉండవని తెలుసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ప్రశాంతంగా ఉన్న రైల్వే కోడూరు నియోజకవర్గాన్ని పుల్లలు పెట్టాలని ఉద్దేశంతో ఈ ప్రాంతంలోని నాయకుల మధ్య చిచ్చు రేపుతున్నాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ సుకుమార్ రెడ్డి ,కొల్లం గంగిరెడ్డి రామిరెడ్డి ధ్వజారెడ్డి , ముప్పాల హేమనవర్మ, తోట శివ సాయి, వడ్డీ అన్నపూర్ణ, జడ్పిటిసి పాలెం కోట రత్నమ్మ, చెవ్వు శ్రీనివాస్ ల రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ముద్దలూరు సుబ్బరామరాజు, సర్పంచులు చందర్ రాజు, దార్ల చంద్రశేఖర్, దొమ్మరాజు సుబ్రహ్మణ్యం రాజు ఆనాల చెంగల్రెడ్డి, యజ్ఞం చంద్రశేఖర్, పుల్లంపేట ఎంపీటీసీ దార్ల రామనాథం, గుత్తి రెడ్డి హరినాథ్ రెడ్డి, సాయి కిషోర్ రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మదుకు ప్రజల నీరాజనం



మదనపల్లె,మేజర్ న్యూస్ : వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మ దుకు ప్రజలు నీరాజనం పలుకుతున్నారు.శనివారం మదనపల్లి మున్సిపాలిటీ ఒకటి,రెండు వార్డులలో మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్ కుమార్ రెడ్డి,ఏపీఎండిసి చైర్ పర్సన్ షమీమ్ అస్లాం,మున్సిపల్ చైర్ పర్సన్ మనుజా రెడ్డి,జడ్పిటిసి ఉదయ్ కుమార్,వార్డు కౌన్సిలర్లు శ్రీనివాసులు, వెంకట శివారెడ్డిలతో కలసి నిస్సార్ అహమ్మద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా కౌన్సిలర్ వెంకట శివారెడ్డి నాయకులకు పూల మాలలు,దుశ్శాలువలతో సన్మానించి మంగళ హరతులు స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు అందిస్తూ,గత ఐదేళ్లగా జగనన్న పాలన చూసి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. మౌలిక సదుపాయాలకల్పనకు పెద్దపీట వేశామని,ప్రతి కుటుంబం పొందిన ప్రయోజనాలను గుర్తించి తిరిగి అవకాశం ఇస్తే యధావిధిగా కొన సాగుతాయని వివరించారు.ఫ్యాన్ గుర్తుకు ఒక ఓటు వేస్తే ఐదేళ్లు ఫ్యాన్ కింద చల్లగా కూర్చోవచ్చునన్నారు.ఈ సందర్భంగా నరేష్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసే నాయకుడు జగన్మోహన్ రెడ్డి అన్నారు.కేవలం అధికారం కోసం అమలుగాని హామీలను గుప్పించి ఓటర్లను మభ్య పెడుతున్న కూటమిని నమ్మి మోసపోవద్ద న్నారు. షమిమ్ అస్లాం మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి అధికా రంలోకి వచ్చిన వెంటనే అమల్లోకి తెచ్చిన నాయకుడు జగనన్న అన్నారు. రాష్ట్రంలో మరోసారి జగనన్నకు అవకాశం ఇస్తే దేశానికే దిక్సూచిగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారన్నారు.నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ 13వ తేదీన జరగబోవు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా మిథున్ రెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఆనంతరం కౌన్సిలర్ వెంకట శివారెడ్డి మాట్లాడుతూ వైకాపాను ఆదరిస్తే నియోజకవర్గాన్ని మదనపల్లి మున్సిపాలిటీని సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించడం సాధ్యమవుతుందన్నారు.మే 13 జరిగే ఎన్నికల్లో రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి నిస్సార్ అహ్మద్,మిథున్ రెడ్డి లను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈకార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతి నిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని సన్మానించిన రామకృష్ణ ఆచారి

మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉమ్మడి పార్టీల రాజంపేట పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి,మదనపల్లె అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషాలను గెలిపించాలని టిడిపి సీనియర్ నాయకులు రామకృష్ణ ఆచారి పిలుపునిచ్చారు.ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మదనపల్లె ఆర్యవైశ్య కల్యాణ మండపంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని రామకృష్ణ ఆచారి మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా నల్లారి కిరణ్ కుమార్ రెడ్డిని దుశ్శాలువతో సన్మానించి,పుష్పగుచ్చం అంద జేశారు.ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతి ఎన్డీఏ ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు.రాజంపేట పార్లమెంటులో నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ఆర్యవైశ్యులు పనిచేయాలని స్పష్టం చేశారు. మదనపల్లె అసెంబ్లీ అభ్యర్థి షాజహాన్ బాషా,నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు సాధిస్తే మదనపల్లె ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ప్రజలంతా ఎన్.డి.ఎ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.



# టీడీపిలో చేరిన పలు కుటుంబాలు



పులివెందుల టౌన్. మేజర్ న్యూస్: పులివెందుల పట్టణంలోని స్థానిక గర్ల్స్ హైస్కూల్ వీధిలో నివాసముంటున్న కాంగ్రెస్ జిల్లా సేవదల్ మహిళ అధ్యక్షురాలు షేక్.గౌసియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మారెడ్డి.రవీంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరితో పాటు షేక్.ఆశా, మున్ని, కాంతమ్మ, సునీత, ఫయాజ్, ఇర్ఫాన్ మరికొంత మంది టీడీపీ లో చేరారు. అలాగే పులివెందుల పట్టణంలోని చౌడమ్మ వీధి లో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూగుట్ల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బీటెక్ రవి సమక్షంలో 10 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి షేక్.మహబూబ్ భాషా, జెండామాను వీధి బాబాఫక్రుద్దీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్.ఖాసీం వల్లి, కదిరి.గంగాధర్ రెడ్డి, అజమతుల్లా, షేక్.సమద్, జనసేన ఉమర్, అక్రమ్ భాషా, బాబా, అమీర్ భాషా, ఇస్మాయిల్ మరి కొంతమంది టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి అభివృద్ధిలో పెద్దిరెడ్డి కుటుంబం పాత్ర అమోఘం

**ద్వారకనాథరెడ్డిని గెలిపించేందుకు నియోజకవర్గ ప్రజల సిద్ధం**
**వైఎస్సార్సీపీ ప్రజా ప్రతినిధులు,నాయకులు స్పష్టం**




మదనపల్లె, మేజర్‌న్యూస్ : అన్నమయ్య జిల్లా, తంబళ్లపల్లి నియోజకవర్గం అభివృద్ధిలో పెద్దిరెడ్డి కుటుంబం పాత్ర అమోఘమైందని ఆ నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు పేర్కొన్నారు. శనివారం మదనపల్లి ప్రెస్‌క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి కురబల కోట మండల ప్రత్యేక ఆహ్వానితులు బైసాని చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎన్.వి.రమణా రెడ్డి, ములకలచెరువు జెడ్పిటిసి మోహన్ రెడ్డి, ఆర్సీకే ఛైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు మల్లికార్జున రెడ్డి, రవీంద్రా రెడ్డి (పెద్దబాబు), బ్యాంకు జనార్ధన్ రెడ్డి, శివారెడ్డి, రామకృష్ణా రెడ్డి, నాయునిచెరువు పల్లె సర్పంచ్ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బైసాని చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లె నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి చిత్తశుద్ధితో పని చేశారన్నారు.ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సహకారంతో నియోజకవర్గంలో ప్రతి మారుమూల గ్రామానికి మౌలిక వసతులను కల్పించారని గుర్తుచేశారు. అనంతరం దేవరింటి రామ కృష్ణా రెడ్డి (పెద్దబాబు) మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమానికి పెద్దిరెడ్డి కుటుంబం చిరునామా అన్నారు. రాష్ట్రంలో ప్రముఖ శైవక్షేత్రాలలో ఒకటిగా ప్రసిద్దిగాంచిన మల్లయ్యకొండను వారు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. ఇటీవల బిజెపి రాజంపేట ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు వాస్తవాలు గ్రహించి మాట్లాడాలన్నారు. చివరగా నల్లగుండ్ల మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ తంబళ్లపల్లి ఉమ్మడి పార్టీల అభ్యర్థి దాసిరిపల్లి జయచంద్రా రెడ్డి మొరుసు కాపుల మద్దతు తనకే నని కలలు కంటున్నారని విమర్శించారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజల ఆశీస్సులు పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిపై మెండుగా ఉన్నాయని, త్వరలో జరుగబోవు ఎన్నికల్లో ద్వారకనాథరెడ్డి విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని ఆయన స్పష్టం చేశారు. ఉమ్మడి పార్టీల అభ్యర్థులు అతి విశ్వాసం మానుకోవాలని హితవు పలికారు.

## మిట్స్ కళాశాలలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు



కురబలకోట, మేజర్‌న్యూస్ : అంగళ్లు సమీపంలోని మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (మిట్స్) కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) విభాగం వారు కంప్యూటింగ్ మరియు ఇంటెలిజెంట్ సిస్టమ్స్ (ఐసీసీఐఎస్–2024)పై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును కళాశాలలో ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రీతు శర్మ,(బ్రిల్లియో టెక్నాలజీస్,బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతర్జాతీయ సదస్సులలో పాల్గొనడం వల్ల నూతన టెక్నాలజీలో జరుగుతున్న దిన దినాభివృద్ధి గురుంచి తెలుసుకొనుటకు వీలు ఉంటుందని ఆమె అన్నారు.ముఖ్యంగా కంప్యూటింగ్ మరియు ఇంటెలిజెంట్ సిస్టమ్స్ లోని ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్,మెషిన్ లర్నింగ్ మరియు డీప్ లెర్నింగుపై ప్రస్తుతం పరిశోధనలు జరుగుతున్నాయని,ఇందులో నూతన టెక్నాలజీలపై ఉద్యోగ అవకాశాలు మెరుగుగా ఉన్నాయని,విద్యార్థులు వీటిపై అవగాహన పెంచుకోవాలని అన్నారు.మరో ముఖ్య అతిథిగా ఆన్లైనులో విచ్చేసిన సింగపూర్‌కు చెందిన శ్రీరామ్ వాసుదేవన్,ఫిన్‌టెక్ సర్వీసెస్ ఇంజనీర్ ఆన్‌లైన్‌లో ప్రసంగం చేశారు.ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్సులో గల అప్లికేషన్సుపై విద్యార్థులకు అవగాహన పెంచారు.ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ మాట్లాడుతూ ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటుచేసిన సిఎస్ఇ–ఎఐ డిపార్ట్‌మెంట్ హెచ్ఓడి డాక్టర్ కె చొక్కనాథన్,సిఎస్ఇ–ఎఐ డిపార్ట్‌మెంట్ కన్వీనర్ డాక్టర్ కె.హేమలతలను అభినందనలు తెలియజేశారు.ఈ అంతర్జాతీయ సదస్సుకు సుమారు 156 పరిశోధన పత్రాలు వివిధ విభాగాల నుంచి వచ్చాయని ఆయన అన్నారు.

## పెనుగొండ పెద్ద సుబ్బయ్య నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు



పులివెందులటౌన్, మేజర్‌న్యూస్: పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద రంగాపురం గ్రామానికి చెందిన పెనుగొండ పెద్ద సుబ్బయ్య (85 సంవత్సరాలు) శనివారం మరణించడంతో ఆయన భార్య కొండమ్మ, కుమారులు వెంకటరమణ, వెంకట క్రిష్ణ, శ్రీనివాసులు, కుమార్తె తులసి, కోడళ్ళు శోభ, నాగలక్ష్మి, దేవి, మనవళ్ళు విజయ్ కుమార్, వినోద్, రవి, హరి, అనీల్,చంటి మనవరాళ్లు విజయలక్ష్మి, రోజా, సౌదామణి, అరుణ, అమల లు నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకి సమాచారం ఇవ్వడంతో టెక్నీషియన్ హరీష్‌తో కలిసి మృతుని స్వగృహం వెళ్లి పార్థివ దేహం నుండి కార్నియాలను సేకరించి హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుటుంబం లోని వ్యక్తి లేదా సన్నిహితులు మరణించినప్పుడు నేత్రదానం పై అవగాహన కలిగి 9966509364 లేదా 7093204537 లకు సమాచారం ఇచ్చినట్లు అయితే మనిషి మరణానంతరం మట్టిలో కలిసి పోయే నేత్రాలు దానం చేసి అంధులకు చూపు ఇవ్వడంతో పాటు మరణించిన తరువాత కూడా జీవించే బృహత్కార్యం మనిషికి దేవుడు ఇచ్చిన గొప్ప వరం అన్నారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులను బంధువులు, సన్నిహితులు సేవాసమితి బృందం అభినందించారు. ఈ సందర్భంగా నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులకు గ్రామ పెద్దలు, బంధువులు, సన్నిహితులు, సేవాసమితి బృందం కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

## ప్రజల ఆస్తులు స్వాహా చేయడానికే భూ హక్కుల చట్టం..!

**టైటిలింగ్ యాక్టు రద్దు చేయకుంటే ఉద్యమం**
**ప్రభుత్వానికి న్యాయవాదులు హెచ్చరిక**
**ఓటుతోనే ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి**



రాయచోటి, మేజర్‌న్యూస్ :ప్రజల ఆస్తులను స్వాహా చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భూ హక్కుల చట్టాన్ని తీసుకుని వచ్చిందని రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రెడ్డయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో 29 రాష్ట్రాల్లో లేని భూ హక్కుల చట్టాన్ని (టైటిలింగ్ యాక్ట్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు భద్రత లేకుండ చేసిందన్నారు. ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేయకుంటే బలమైన ఉద్యమాన్ని చేయవలసి వస్తుందని హెచ్చరించారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టం –22 ప్రజల ఆస్తులకు ఏమాత్రం భద్రత లేదన్నారు. ప్రజల ఆస్తులకు టైటిలింగ్ చట్టంతో శాశ్వత హక్కును కలిగిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ వారికి శాశ్వతంగా ఆస్తులు దూరమయ్యే పరిస్థితులు ఈ చట్టంతో వస్తాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తులకు హక్కులను నిర్ణయించే అధికారం న్యాయ వ్యవస్థకు రాజ్యాంగం కల్పించిందని కానీ భూ హక్కుల చట్టం రెవెన్యూ అధికారులను న్యాయమూర్తులను చేస్తూ ప్రజల ఆస్తులకు హక్కులను వారు నిర్ణయించేటట్లుగా ఈ చట్టం ఉందని దీనివలన న్యాయవ్యవస్థకు రాజ్యాంగం కల్పించిన స్వతంత్రతను కోల్పోయే పరిస్థితి వస్తుందన్నారు. దీనితో ప్రభుత్వంలో ఉండే రాజకీయ నాయకులు చెప్పినట్లు భూములు హక్కులు నిర్ణయించ బడతాయని ఈ పరిస్థితి సమాజానికి పెద్ద ప్రమాదం అని వారన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే రాష్ట్రంలో ఉన్న 553 సివిల్ కోర్టులలో వివాదాల పరిష్కారానికి కేసులు వేయడం కుదరదని ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను హైకోర్టులో రివిజన్ మాత్రమే చేయవచ్చునని దీనివలన ప్రజలకు ఎలాంటి ఉపయోగ ఉండదని వారన్నారు. ట్రిబ్యునల్స్ లో భూమి హక్కు పత్రాలన్నింటినీ పైన సమగ్ర విచారణ ఉండదని రాజకీయ నాయకులు చెప్పిన విధంగా రెవెన్యూ అధికారులు విచారణలు జరుగుతాయని వారన్నారు. వివాదాలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రతి మండలానికి ఒక కోర్టును ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు న్యాయం జరుగుతుందని అలా కాకుండా న్యాయ వ్యవస్థను తన చేతుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ప్రయత్నించడం సరైంది కాదన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి నాగ ముని, న్యాయవాదులు రాజ్ కుమార్ రాజు, ఆనంద కుమార్, చిన్నయ్య, నరసింహారెడ్డి, హుమాయున్ భాష, రెడ్డి భాష, ఖాదర్బాషా, రవిశంకర్, ఇలియాస్ భాష ,వరలక్ష్మి, ఖుష్బుమ, ఉత్తేజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల మండలంలో పోలీసుల ఫుట్ పెట్రోలింగ్



లింగాల. మేజర్‌న్యూస్: కడప జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పులివెందుల ఇన్స్పెక్టర్ సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం లింగాల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన కోమన్నూతల, మురారి చింతల, అంబకపల్లిలో ఫుట్ పెట్రోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసులు సంకల్పించారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంత వాతావరణం కల్పించడమే పోలీసుల ధ్యేయమని ప్రజల్లో భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో లింగాల ఎస్.ఐ బి.వి కృష్ణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## మాల మహానాడు ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి



వాల్మీకిపురం, మేజర్ న్యూస్: వాల్మీకిపురం మండలం చింతపర్తి గ్రామంలో శనివారం మాల మహానాడు సమావేశం మండల కన్వీనర్ గెడి చిరంజీవి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు చింతపర్తి శివయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి సి. వీరభద్రయ్య మాట్లాడుతూ ఈనెల ఆరవ తేదీ అనగా సోమవారం ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే హాస్పిటల్ దగ్గర ఫంక్షన్ హాల్‌లో మాలల ఆత్మీయ సమావేశం జరుగుననీ, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ యమలా సుదర్శనం హాజరవుతారని, మాలల భవిష్యత్తు ప్రణాళిక పై ఉమ్మడి చిత్తూరు జిల్లా మాల సోదరులు అందరూ రావాలని, మాలల యొక్క భవిష్యత్తు ప్రణాళిక చేసుకుందామని తెలిపారు. మాలలు అందరూ ఈ సమావేశానికి హాజరయ్యి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు వాయల్పాడు రెడ్డప్ప, రామాంజులు, పెయింటర్ మోహన్, రమణ, విఠలం శంకర,శీన, నడిగడ్డ శీనా, నడిగడ్డ రాము, పలక నాగార్జున, సగిలి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## చేనేతలకు చేయూత తెలుగుదేశం ప్రభుత్వం తోనే!



ప్రొద్దుటూరు మేజర్ న్యూస్: గతంలో ఆప్కో ద్వారా చేనేత వస్త్రాలు కొనుగోలు చేసి నేతన్నను ఆదుకున్న తెలుగుదేశం ప్రభుత్వం, ఇప్పుడు అధికారంలోకి రాగానే చేనేతల కోసం వర్క్ షెడ్లు ఏర్పాటు చేసి ఆధునాతన శిక్షణ నిప్పించి ఆర్థికంగా ఆదుకోవడం కోసం వారి ఉత్పత్తులను డైరెక్ట్ మార్కెటింగ్ చేసే విధంగా ప్రణాళిక రూపొందించడమే కాకుండా చేతి మగ్గాలకు 200 యూనిట్లు, అలాగే కరెంటు మగ్గాలకు 500 యూనిట్లు విద్యుత్ ఉచితంగాబి ఇస్తామని తమ మేనిఫెస్టో ప్రకటించిన చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ టీడీపీ అభ్యర్థి నంద్యాల వరద రాజులరెడ్డిని కడప పార్లమెంట్ తెలుగుదేశంపార్టీ అభ్యర్థి సి.భూపేష్ రెడ్డి ని సైకిల్ గుర్తు పై ఓట్లు వేసి, వేయించి గెలిపించాలని బినందమూరి యువ సేవాసమితిబి ఆధ్వర్యంలో స్థానికంగా వున్న చేనేత కార్మికులను కలిసి ఓట్లు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో నందమూరి యువసేవాసమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, ఉపాధ్యక్షుడు సిజె.వెంకటసుబ్బయ్య, తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ రాష్ట్రప్రధానకార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, కడప పార్లమెంటరీ తెలుగుదేశంపార్టీ యస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నాసారి లక్ష్మీనరసింహ, నందమూరి యువసేవా సమితి కార్యదర్శులు డా. మచ్చా నాగ భూషణం (అఖండ), తాటి సుధాకరయాదవ్, ఎస్.సురేష్ కుమార్, సిజె. సమర తదిత రులు పాల్గొన్నారు.

### పాస్ పోర్ట్ పోయినది

పుల్లంపేట మండలం ఆర్.ఉప్పరపల్లికి చెందిన పెద్దబుడ్డి వెంకటేశు తండ్రి వెంకటయ్య అను నా యొక్క Y6406104 నెంబర్ గల పాస్ పోర్ట్ ఏప్రిల్ 10వ తేదీన పుల్లంపేట నుండి ఆర్.ఉప్పరపల్లికి వస్తుండగా మార్గమధ్యంలో పోయినది. కావున దయ వుంచి దొరికినవారు క్రింది నెంబర్‌కు సమాచారం అందించగలరు.
ఫోన్:9949209230

# పథకాలు లబ్ది పొంది ఉంటే నాకు ఓటు వేయండి

## కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి



కమలాపురం మేజర్‌న్యూస్ : కమలాపురం నియోజకవర్గ ప్రజలు మళ్లీ అభివృద్ధి పాలన కోసం కోరుకుంటున్నారు.కమలాపురం నియోజకవర్గానికి గత రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా పి.రవీంద్రనాథ్ రెడ్డి కొనసాగుతున్నారు. సేవలు అందించిన విధానం కావచ్చు, తాను నియోజకవర్గాన్ని అబివృద్ధి పథంలో నడిపించడం కావచ్చు, ప్రభుత్వం ఇచ్చిన పథకాలతో ప్రజలకు లబ్ది చేకూర్చడంతో ఆయన ఏ ఊరికి వెళ్లినా ప్రజలు ఘనస్వాగతం పలకడమే కాకుండా బ్రహ్మరథం పడుతున్నారు. చెప్పిన మాటకు ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి వ్యవహరించడంతో నియోజకవర్గ ప్రజలు హ్యాట్రిక్ విజయాన్ని ఇవ్వబోతున్నారు. కమలాపురం పట్టణాన్ని మున్సిపాలిటీగా అభివృద్ధి చేసి రైల్వే ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయించడం జరిగింది, అంతేకాకుండా పట్టణంలోని ప్రతి ఇంటికి డ్రైనేజీ, రోడ్లు, ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేసి అభివృద్ధి చేయడం జరిగింది. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి జీవితాలలో వెలుగు నింపారు. మూడోసారీ హాట్రిక్ సాధించిన తరువాత కమలాపురం పట్టణాన్ని మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దడమే తమ ధ్యేయమన్నారు. కమలాపురం పట్టణానికి ఆధునిక వసతులతో సుందరమైన ఆసుపత్రి నిర్మించడం జరిగినది. ప్రజలు గతంలో జరిగిన అభివృద్ధిని గుర్తుపెట్టుకొని ఇచ్చిన మాటకు కట్టుబడి ఎన్నో అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తున్న వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి గారికి మరోసారి ముఖ్యమంత్రిని చేస్తే ఈ రాష్ట్రం మరింత ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలిపారు.

# అంకాలమ్మ తల్లి దేవస్థాన ద్వితీయ వార్షికోత్సవం



కలసపాడు మేజర్‌న్యూస్ : కలసపాడు మండలంలోని ఎగువ రామాపురం గ్రామంలో అంకాలమ్మ తల్లి ద్వితీయ వార్షికోత్సవాన్ని, స్థానికులు ఘనంగా ఏర్పాటు చేశారు. అనంతరం ఆలయ కమిటీ పెద్దలు మాట్లాడుతూ అంకాలమ్మ దేవత వెలసి రెండవ సంవత్సర సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమం మరియు భజన కోలాటంలు ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వెంకటయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా రామాపురం గ్రామానికి చెందిన యువకులు మరియు మహిళ కోలాటం నేర్పిన బ్రహ్మంగారిమఠం వాస్తవ్యులు గురువు ఎం.పీ. గురయ్య , మరియు, దుర్గం. వరాలు, నేతృత్వంలో ఘనంగా కోలాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



# పెండ్లిమర్రి ఎస్.ఐగా హరిప్రసాద్



పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా హరి ప్రసాద్ బాధ్యతల స్వీకరించారు. ఈయన ముద్దనూరు పోలీస్ స్టేషన్ నుండి పెండ్లిమర్రి పోలీస్ స్టేషనుకు బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ప్రజలు ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఘర్షణలకు,అ సాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# టోల్ ఫ్రీ నెంబర్ ను వినియోగించుకోండి

## ఆర్.ఓ. రాఘువేంద్ర



ములకలచెరువు, మేజర్‌న్యూస్: తంబళ్ల పల్లె నియోజకవర్గంలో జరిగే సార్వత్రిక ఎన్ని కల ప్రక్రియలో భాగం గా ఎలాంటి సమస్యలు ఎదురైనా ఎన్నికల కార్యాలయ కంట్రోల్ రూమ్ టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని తంబళ్లపల్లె ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాఘవేంద్ర తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూతులు వద్ద సౌకర్యాలు, ఓటింగ్ సమస్యలపై సత్వర న్యాయం పొందడానికి ఈ టోల్ ఫ్రీ (9866046879) నెంబర్ అందు బాటులో ఉండి యుద్ధ ప్రాతిపదికన పరిష్కారానికి చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు.

# చంద్రబాబు డ్రామాలను ప్రజలు గమనించాలి

### ఉమ్మడి పార్టీల మేనిఫేస్టో అంతా ఓ బూటకం
### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తిప్పారెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహ్మద్



మదనపల్లె, మేజర్‌న్యూస్ : టిడిపి అధినేత చంద్రబాబు డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని,ఓట్లు కోసం ప్రజలను మభ్యపెడుతున్నాడని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డి ఆరోపించారు.శనివారం స్థానిక దేశాయ్ తిప్పా రెడ్డి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ చంద్రబాబు మదనపల్లిలో మదనపల్లిని జిల్లా కేంద్రం చేస్తామని హామీ ఇవ్వడం,రాయచోటిలో అన్నమయ్య జిల్లా కొనసాగిస్తామని చెప్పడం, రాజంపేటలో జిల్లా కేంద్రం కావడానికి అన్ని అర్హతలు ఉన్నాయనడంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.2014లో 660 హామీలను ఇచ్చి వాటిలో ఆరు మినహాలన్నింటిని విస్మరించారని విమర్శలు గుప్పించారు. 2024లో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఏడాదికి 70 వేల కోట్లు కావాలని,వాటిని కొంచెం పెంచాలంటే మరో 15 వేల కోట్లు కావాలని చెప్పారు.రాష్ట్రంలో 60 శాతం ఆదాయం పెరిగిన హామీలు అమలు చేయడం కష్టంగా వుందన్నారు.ఈ నేపథ్యంలో 13 జరిగే ఎన్నికల్లో వంచన చేసే బూటకపు హామీలను నమ్ముతారా లేదా నిజాయితీగా అమలుచేసే నాయకుడికి అండగా ఉంటారా ప్రజలే నిర్ణయించాలని కోరారు.ప్రజల ఆస్తుల భద్రత కోసమే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ 2019లో తీసుకువచ్చారని,అయితే దీనిపై తెలుగుదేశం తప్పుదోవ పట్టిస్తు అయోమయానికి గురి చేస్తూ ఉండడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు.ఎమ్మెల్యే అభ్యర్థి నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ చంద్రబాబుకు గెలిచే అవకాశాలు సన్నగిల్లడంతోనే ప్రజలను మభ్యపెట్టి మోసం చేస్తున్నారని విమర్శించారు.మదనపల్లి జిల్లా విషయంలో మూడు ప్రాంతాలకు ఇస్తున్న హామీలే ఇందుకు నిదర్శనమన్నారు.కేవలం ఓట్ల కోసం అయోమయానికి గురిచేస్తున్న చంద్రబాబుకు ప్రజలే ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని ఎద్దేవా చేశారు.జిల్లా విషయంలో చంద్రబాబునాయుడు ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.పెన్షన్ పంపిణీలో చంద్రబాబుకు వృద్ధుల ఉసురు తగిలి ఇంటికి వెళ్లడం ఖాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎండిసి చైర్ పర్సన్ షమిమ్ అస్లాం,సర్పంచ్ ఆనంద పార్థసారథి,సర్పంచ్ బుద్దన్న, నాయకులు వెలుగు చంద్ర,సాయి ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మోసం చేసి కుర్చోవడమే బాబు లక్ష్యం

బద్వేల్, మేజర్‌న్యూస్ : ప్రజలను బూటకపు హామీలతో మోసం చేసి కుర్చీలో కూర్చోవడమే చంద్రబాబు లక్ష్యమని ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి అన్నారు. శనివారం బద్వేల్ రూరల్ వెంకటశెట్టి పల్లె, తిప్పనపల్లె, తెల్లగాపురం, గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ చంద్రబాబు నిర్వహించిన ప్రజాగళం సభకు జనం రావకపోవడంతో ఆయన ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేశారన్నారు. ప్రజలకు ఏమి మేలు చేస్తారు చెప్పకుండా ముందుబాబులను ప్రోత్సహించేలా మాట్లాడుతున్నారని. ధ్వజ మొత్తారు. వయసులో చిన్నవాడైన వైయస్ అవినాష్ రెడ్డి జీవితాన్ని నాశనం చేసేలా చంద్రబాబు మాట్లాడుతున్నారన్నారని మండిపడ్డారు. 2014లో కూడా చంద్రబాబు ఇలాంటి మ్యానిఫెస్టోనే ప్రకటించారని దానిని అమలు చేయలేక చివరికి వెబ్‌సైట్ నుంచి తొలగించారన్నారు. ఇప్పుడు మళ్లీ అలవిగాని హామీలతో కొత్త మేనిఫెస్టో ప్రకటించారని, ప్రజలెవరూ దాన్ని నమ్మడం లేదన్నారు. మరొకమారు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, వైస్సార్ కాంగ్రెస్ పార్టీ బద్వేలు శాసనసభ అభ్యర్తిగా దాసరి సుధమ్మ గారికి పింక్ కలర్ గల ఈవీఎంపై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్ (1) పై మరియు కడప పార్లమెంట్ సభ్యులుగా వైయస్ అవినాష్ రెడ్డిగారికి వైట్ కలర్ గల ఈవీఎంపై బ్యాలెట్ నమూనా సీరియల్ నెంబర్(1)పై వీరి ఇరువురికి ప్రతి ఒక్కరు తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని



ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పోల్ రెడ్డి, ఎంపీపీ రామసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ మల్లేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రెడ్డి, మాజీ జెడ్పిటిసి శశిధర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, విపి పోల్ రెడ్డి, చైర్మన్ మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీరాములు, నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కొంగలవీడు సర్పంచ్ కృష్ణారెడ్డి, గురువు రెడ్డి, శేఖర్ రెడ్డి, శివారెడ్డి, రఘురాం రెడ్డి, పలు ప్రజాప్రతినిధులు పార్టీ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపిని గెలిపిస్తేనే ఏపీలో అభివృద్ధి సాధ్యం : నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: టిడిపిని గెలిపిస్తేనే ఏపీలో అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నంద్యాల వరదరాజులరెడ్డి, అన్నారు. శనివారం మండలంలోని చౌరెడ్డిపల్లె, కల్లూరు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రజలు వైసీపీ 5 సంవత్సరాల పాలనలో జరిగిన నష్టాన్ని గమనించాలని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి నంద్యాల రాఘవరెడ్డి మండల కన్వీనర్ బోడేల బాబుల రెడ్డి పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ చదిపిరాళ్ల వేణుగోపాల్ రెడ్డి, స్థానిక నాయకులు చౌరెడ్డిపల్లె నుండి కట్టమిది రామకృష్ణారెడ్డి మోహన్ రెడ్డి కొండారెడ్డి రాజేష్ యాదవ్, రఘురామిరెడ్డి, ఓబుల్ రెడ్డి ప్రతాప్ శివ రాము పుల్లయ్య రామిరెడ్డి,కల్లూరు నిరంజన్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి బాలరాజు ఎల్లయ్య గొల్ల నరసింహరావు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఇంటింటి ప్రచారంలో ఎన్డీఏ కూటమి

## జన సంద్రోహంలో పలు రహదారులు - అడుగడుగునా కార్యకర్తలు పూల వర్షం

సిద్దవటం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన సిద్ధవటం లో శనివారం రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం, పార్లమెంట్ అభ్యర్థి నల్లారికిరణ్ కుమార్ రెడ్డిగెలుపు కోసం,ఎన్నికల ప్రచారం డప్పు వాయిద్యాలతో కార్యకర్తల కోలాహలంతో ఇంటింటికి తిరుగుతూ ప్రచారం కోలాహలంగా జరిగింది. అభిమానుల కేరింతల మధ్య పలు రహదారులు కిక్కిరిసిపోయాయి. వచ్చిన ఎన్డీఏ కూటమి కార్యకర్తలకు భోజన వసతి ఏర్పాటు చేశారు. అతికారి ఫ్యామిలీ రాజంపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులుకృష్ణ, , రాజంపేట నియోజకవర్గం జనసేన సమన్వయకర్త దినేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంతో కార్యకర్తల్లో నూతన ఉత్సాహం ఏర్పడింది. ఈ సందర్భంగా తిరుపతి జనసేన పార్టీ ఎన్నికల పరిశీలకులు కృష్ణ మాట్లాడుతూ కార్యకర్తల ఉత్సాహం చూస్తూ ఉంటే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయభేరి మ్రోగిస్తుందని అన్నారు .ల్యాండ్ టైటిల్ చట్టం తెచ్చి రైతుల భూములు అడ్డగోలుగా తీసుకోవడానికి రైతుల పాసు పుస్తకాల పైన రైతు పేరు లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటో ఉండడం రైతులకు దగా చేస్తున్నారని, తన సొంత పొలం మీద యజమాని రైతు పేరు లేకుండా పూర్తిగా హక్కులు కోల్పోయే విధంగా వైసిపి ప్రభుత్వం భూ చట్టం పేరుతో రైతులకు దగా చేస్తుందని, వైసిపి పార్టీని తరిమికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు, రైతు సొంత పొలాల్లో ల్యాండ్ యాక్ట్ పేరుతో రైతు పొలం చుట్టూ జగన్మోహన్ రెడ్డి ఫోటోలు ఉండడం, రైతు పొలాలపై సర్వహక్కులు కోల్పోయే విధంగా ప్రభుత్వం మోసం చేస్తుందనిఆయన అన్నారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కార్యదర్శి నాగ ముని రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం నవరత్నాలు అంటూ నవ మోసాలు చేస్తూ ప్రజలపై పెను భారం మోపిందని ,వైసిపి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని అన్నారు. సంక్షేమ పథకాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ బలహీన వర్గాల పేద కుటుంబాలపై



పెను భారం మోపిన వైసిపి ప్రభుత్వాన్ని ఇడుపులపాయకు పంపించాలని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అభివృద్ధి సలహా కమిటీ మెంబర్ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. సర్పంచ్ ప్రతినిధి ఓబులయ్య ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాణిజ్య విభాగపు అధికార ప్రతినిధి గంజి సుబ్బరాయుడు, మాజీ జడ్పిటిసి సభ్యులు చలమయ్య యాదవ్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత చెంచయ్య నాయుడు పార్లమెంట్ ఉపాధ్యక్షులు పుత్త రామచంద్రయ్య అసెంబ్లీ కార్యదర్శిరాజశేఖర్ యాదవ్, పార్లమెంట్ వాణిజ్య విభాగపు కార్యదర్శి చల పాటి చంద్ర, బిజెపి మండల అధ్యక్షులు అమర్నాథ్ శర్మ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సత్యనారాయణ, రాజంపేట నియోజకవర్గం యువ నాయకులు రాజా నాయుడు, అయ్యప్ప నాయుడు, నాగభూషణం, జ్యోతి సుబ్బారెడ్డి, జనసేనమండల అధ్యక్షులు కొట్టే రాజేష్ ఎం నాగరాజు, మునిస్వామి జగన్ రెడ్డి,పోలిశెట్టి శ్రీనివాసులు,విజయ్, పసుపులేటి గంగయ్య, మహబూబ్ బాషా, కూల్ డ్రింక్ గౌస్ బాషా, జనసేన పార్టీ వీర మహిళలు ఎన్డీఏ కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీకాంత్ రెడ్డి తోనే అభివృద్ధి సాధ్యం



గాలివీడు, మేజర్‌న్యూస్: రాయచోటి నియోజకవర్గం ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డితోని అభివృద్ధి సాధ్యమని మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ వెంకటరమణారెడ్డి (బుల్లెట్) అన్నారు. శనివారం నూడివీడులో నారాయణరెడ్డి స్వగ్రామంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు తమ నాయకుడు మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డికి నమ్మకద్రోహం చేసినందు వలన రమేష్ కుమార్ రెడ్డి తో పాటు ఆయన అనుచరులమైన మేము కూడా తెలుగుదేశం పార్టీని వీడి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది అన్నారు. చంద్రబాబు నాయుడు ఇటీవలే కాలంలో మదనపల్లె,రాజం పేట జిల్లాలు చేస్తాను అని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. చంద్రబాబు నాయుడు మాయ మాటలు ఎవరు నమ్మరుని అయన ముఖ్యమంత్రి కావడం అసాధ్యమన్నారు. జగన్మోహన్ రెడ్డి విద్యా, వైద్యం కు పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రం లో రెండో సారి వైసిపి అధికారం లోకి తద్దేమన్నారు. శ్రీకాంత్ రెడ్డి రాయచోటి నీ అన్నమయ్య జిల్లాగా రావడానికి ఎంతో కృషి చేశారన్నారు. రాయచోటి పట్టణం లో పలు కార్యాలయాలు తోపాటు, పట్టణాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్దారన్నారు. ఆయన గెలుపు కోసం మాజీ ఎమ్మెల్యే రమేష్ కుమార్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. అన్ని మండలాలతో పాటు గాలివీడు మండలం లో వైసీపీకి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు అత్యధిక మెజార్టీ తేవడానికి కృషి చేస్తామన్నారు. సమావేశంలో వైఎస్ఆర్సిపి నాయకులు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపించండి

ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ : శాసనసభ ఎన్నికల సందర్భంగా ఒంటిమిట్ట మండల టిడిపి ఇన్చార్జ్ సుగవాసి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో శనివారం మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు మండలానికి చెందిన చింత రాజు పల్లి, మంటపంపల్లి, కోన రాజు పల్లి, పెన్న పేరూరు , గొల్లపల్లి, గంగ పేరూరు, నరవ కాటిపల్లె పంచాయతీల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులకు కార్యకర్తలకు పంచాయతీలోని గ్రామస్తులు డప్పులతో పూలమాలలతో హర్షద్వానాలు కేరింతలు చేస్తూ పుష్పాలతో టపాసులతో బ్రహ్మరథం పట్టడం జరిగింది . రాజంపేట నియోజకవర్గం నుంచి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న సుగవాసి. బాలసుబ్రమణ్యం సోదరుడు ఒంటిమిట్ట మండలం ఇన్‌చార్జ్ సుగువాసి శ్రీనివాసులు నేతృత్వంలో మండల స్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తలు మూకుమ్మడిగా ఎండను సైతం లెక్కచేయకుండా విశేషంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండలంలో ఎ గ్రామంలో చూసినా పసుపు రంగు జెండాలే. గ్రామాల్లోని మహిళలు వారికీ హారతి కర్పూరాలతో ఆహ్వానం పలకడం జరిగింది. ఈ ప్రచారంలో భాగంగా టిడిపి కార్యకర్తలు ప్రజలతో మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థిగా బరిలో దిగుతున్న సుగవాసి. బాల సుబ్రమణ్యాన్ని తమ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించడం జరిగింది. నిర్వహించబోయే శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ జెండాను గెలిపించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడును చూడాలన్నారు. వైసీపీ యొక్క రాక్షస పరిపాలనలో ప్రజలందరూ ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని వైయస్. జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు నవరత్నాలతో మాయ చేసి కుర్చీలో కూర్చున్నాడని నవ రత్నాలతో సంక్షేమ పథకాలు ప్రజలకు ఇచ్చినట్లే ఇచ్చి అధిక పన్నుల వసూలు రూపంలో కొద్ది కొద్దిగా లాక్కున్నాడని ఇంతకంటే మోసపూరితమైన చర్య ఇంకొకటి లేదన్నారు. వైసిపి అధికారంలో లంచగొండితనం, ఇసుక మాఫియా, తదితర సంఘవిద్రోహక చర్యలు ప్రోత్సహించడం జరిగిందని వారు చేసే పనులను ఎవరైనా విమర్శిస్తే ఎత్తిచూపితే గొంతు విప్పితే అనవసర కేసులు పెట్టి జైలలోకి



పంపించే చర్యలు కూడా పాల్పడడం జరిగిందని ఇంతకంటే దుర్మార్గమైన చర్య ఇంకొకటి లేదని కేవలము డబ్బు సంపాదించుకునేందుకే పరిపాలన చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఉండే పరిస్థితుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అయినట్లయితే రాష్ట్రము ఎంతో సస్యశ్యామలంగా ముందంజలో ఉంటుందని అభివృద్ధి సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా జీవనం కదుపుతారన్నారు. రాక్షస పరిపాలన నుంచి విముక్తి పొందుతారన్నారు. నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎమ్మెల్యేగా సుగవాసి బాలసుబ్రమణ్యాన్ని ఆశీర్వదించి అఖండ మెజారిటీతో గెలిపించాలని సంక్షేమ పథకాలు విరివిగా పొందాలంటే గాంధీజీ కలలు కన్న స్వరాజ్యం చూడాలంటే న్యాయ, ధర్మ మార్గంలో రాష్ట్రం ప్రయాణించాలంటే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అందరికీ సమాంతర న్యాయం జరగాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ ప్రచారంలో మండల స్థాయి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బూతు కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డిని గెలిపించుకుంటాం

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్,యన్ రాజా



ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్: స్థానిక పట్టణంలోని సంజీవ్ నగర్‌లోని ఎమ్మార్పీఎస్ డివిజన్ కార్యాలయంలో జగన్ గెలుపే పేద వర్గాల గెలుపు అనే నినాదంతో వైసీపీకి ఎమ్మార్పీఎస్ మద్దతుగా శనివారం కరపత్రాలు ఆవిష్కరణ చేసిన కార్యక్రమంలో ఆర్,యన్ రాజా మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి 2024న వైసిపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే వర్గీకరణ అంశాన్ని అలాగే మాదిగలకు పదవులు కట్టబెడతానని మాదిగల భవిష్యత్తు నా భవిష్యత్తుగా చూసుకుంటానని అని హామీ ఇచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా మాదిగలు వైఎస్ఆర్సిపి పార్టీ తరపనే ఉన్నారని వారు తెలిపారు, 2014లో ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆనాడు డప్పు కొట్టి చెప్పు కుట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చిన ఆయన వర్గీకరణ ఊసే ఎత్తిన పాపాన పోలేదు అదే కాకుండా వర్గీకరణ కోసం ఉద్యమం చేసిన మాదిగలను అణిచివేసి మాదిగలు పైన కేసులు పెట్టి లోపల వేసిన ఘనత నారా చంద్రబాబు నాయుడు గారిదే ఎలక్షన్లు వచ్చే సమయానికి ఊసరవెల్లిలా రంగులు మారుస్తూ మాదిగలను ఎలక్షన్ టైంలో దగ్గరికి తీసుకొని తర్వాత ఎక్కడ విసిరేస్తారో ఆయనకే తెలియనంత దూరంలో మాదిగలను విసిరి వేసే ఘనత కూడా చంద్రబాబు నాయుడుదే, ఇదే వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆనాడు 2019 ఎన్నికల పాదయాత్రలో మాదిగలకు న్యాయం చేస్తా మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తానని చెప్పి మాదిగ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసి మాట నిలబెట్టుకున్న ఘనత వైఎస్ జగన్మోహన్ రెడ్డిది అలాంటి మాట నిలబెట్టుకున్న జగన్మోహన్ రెడ్డికి మాదిగలు ఓట్లు వేస్తారో ఎలక్షన్ ఎలక్షన్ సమయానికి వర్గీకరణ చేస్తానని అక్కున చేర్చుకొని మనల్ని విసిరేసే చంద్రబాబునాయుడుకు ఓట్లు వేస్తారో మాదిగలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు, రేపు జరగబోయే ఎలక్షన్లో స్థానిక వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి రాచుమల్ల శివప్రసాద్ రెడ్డిని కడప పార్లమెంటు అభ్యర్థి వైయస్ అవినాష్ రెడ్డిని పొద్దుటూరు పట్టణంలో ఉన్న మాదిగలు అందరూ ఓట్లు వేసి వేయించి గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని వారు, తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కడప జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు అప్పాయిపల్లి గంగులయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నరసింహ, చెన్నమ్మ, ఓబులేసు, విజయ్, జగన్, రామాంజి కనకరాజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎంల 2వ సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి : కలెక్టర్

రాయచోటి, మేజర్‌న్యూస్ : ఈవీఎంల 2వ సప్లమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తిచేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్ పేర్కొన్నారు. శనివారం రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి 2వ సప్లమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిషోర్, ఎన్నికల అబ్జర్వర్లు ఓంప్రకాష్ బంకర్, ఎస్ జి మూన్ లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో రాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి 2వ సప్లమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమీషన్ ఈవీఎంలు, వివిప్యాట్స్ ల ర్యాండమైజేషన్ కోసం ప్రత్యేక సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులు, సమక్షంలో ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్వో సత్యనారాయణ, డ్వామా పిడి మద్దిలేటి, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

## ఆర్డిఓ ఆకుల వెంకటరమణ




బద్వేలు మేజర్ న్యూస్: నియోజక వర్గ వ్యాప్తంగా మై 13న నిర్వహిం చనున్న సార్వత్రిక ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్డిఓ ఆకుల వెంకటరమణ తెలిపారు. శనివారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో నిర్వహిం చిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020-21 జనాభా గణన జరగ లేదు కాబట్టి 2010 జనాభా లెక్కల ప్రకారం నియోజకవర్గంలో రెండు లక్షల పంతొమ్మిది వేల 290 మంది ఓటర్ల ఉన్నా రని తెలిపారు వీరందరూ తమ తమ ఓటు హక్కును వినియోగించుకునేం దుకు 172 పోలింగ్ స్టేషనులను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓటర్ల సంఖ్యలో ప్రతి 1,000 మంది పురుషులకు వెయ్యి తొమ్మిది మంది మహిళలు ఉన్నట్లు పేర్కొన్నారు ఒకే ప్రదేశంలో పలు పోలింగ్ బూతులను ఏర్పాటు చేస్తున్నామని బద్వేలు పోరుమామిళ్ల వంటి పట్టణాలలో ఒకే కాంపౌండ్‌లో 5 వరకు పోలింగ్ బూతు లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు పోలింగ్ స్టేషన్లో ఓటర్లు మరియు ఎన్నికల సిబ్బంది సౌకర్యం కోసం మంచినీరు మరుగు దొడ్ల సౌకర్యం ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని అదేవిధంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో వీల్ చైర్ సౌకర్యం ఉంటుందని వృద్ధులు, దివ్యాంగులులకు సహకారం అందించేందుకు అంగ న్వాడీ కార్యకర్తను చేస్తున్నట్లు తెలిపారు పోలింగ్ కేంద్రాల వద్ద సేవలు అందించేందుకు ఎన్.సి.సి క్యాడేట్ నియమిస్తు న్నామని 18 సంవత్సరాల కంటే వయసు తక్కువ ఉన్న వారిని మాత్రమే ఈ సేవలకు వినియోగిస్తామని తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా సమస్యాత్మక మైన పోలింగ్ కేంద్రాలను ఆయా పోలింగ్ స్టేషన్లో గత చరిత్రను పరిగణలోకి తీసుకొని విభాగాలుగా ఎంపిక చేశామని ఏ విధమైన అవాంఛనీయమైన సంఘటనలు తల ఎత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకునే విధంగా సంబంధిత శాఖకు ఆదేశాలు ఇచ్చామన్నారు

# టిప్పు సుల్తాన్ పుస్తకావిష్కరణ



కడప కల్చరల్ మేజర్ న్యూస్: నగరంలోని (సబ్ జైలు) సైనిక నగరు వద్ద శనివారం ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కమిటీ రాష్ట్ర కార్యదర్శి షేక్ మక్బూల్ బాషా అధ్యక్షతన "మజీద్ ఏ ఉస్మాన్ బిన్ అఫ్యాన్"వద్దా మైసూర్ పులి టిప్పు సుల్తాన్ 225వ వర్ధంతి సందర్భంగా ప్రముఖ చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహ్మద్ రచించిన మైసూరు పులి టిప్పు సుల్తాన్ ఆంగ్ల పుస్తక ఆవిష్కరణ తిరిగింది దేశంలో ఉన్న మతోన్మాదాన్ని ఎన్నికల రూపంలో ఎదిరించాలని వారి పిలుపుని చ్చారు. టిప్పు సుల్తాన్ పుస్తకాలను ఇప్పటికే పలు భాషల్లో వచ్చాయని ఇంగ్లీషులో చాలామంది కోరికలు కోరడం వల్ల ఈ పుస్తకాన్ని ఇంగ్లీషులో కూడా పంచ రించటం జరిగిందని వారున్నారు. ఈ సభకు అధ్యక్షత వహించిన ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి ప్రముఖ చరిత్రకారులు నసీర్ అహ్మద్ అనేక రకాల చరిత్ర పుస్తకాలు ప్రజల్లోకి తీసుకొస్తున్నారని ఈ పుస్తకాలను చదివిన కొంత మంది ఈ దేశ ఐక్యత కోసం పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్న దని ఆయన అన్నారు నేడు ఈ దేశంలో స్వతంత్ర పోరాటంలో బ్రిటీష్ వారి కాళు మొక్కిన వాళ్లు దేశాన్ని పరిపాలి స్తున్నారని 2025 సంవత్సరానికి ఈ దేశాన్ని హిందూ దేశంగా మార్చే కుట్రలు పన్నుతున్నారని జరగబోయే పార్ల మెంటు ఎన్నికల్లో మతోన్మాద పార్టీలకు మద్దతిస్తున్న పార్టీలను ఓడించాలని లౌకిక ప్రజాస్వామ్య పద్ధతిలో దేశ ఐక్యత కోసం కృషి చేస్తున్న పార్టీలను తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించు కోవాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఆప్ కి ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షరీఫ్ జిలాన్ బహుద్దిన్ తడి తడ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు

# జనసేన రాజంపేట మండల ఉపాధ్యక్షులుగా నంద్యాల హరి



రాజంపేట మేజర్ న్యూస్ : రాజంపేట పార్ల మెంట్ సమన్వయకర్త యళ్లటూరి శ్రీనివాస రాజు ఆధ్వర్యంలో రాజంపేట మండలంకమిటీ ఏర్పాటు చేసారు. ఈ ప్రక్రియలో ఊటుకూరు పంచాయతీ కొండ్లో పల్లికి చెందిన నంద్యాల హరిని మండల ఉపాధ్యక్షులుగా ఎన్నిక చేసారు. ఈ సందర్భంగా నంద్యాల హరి మాట్లాడుతూ మండల ఉపాధ్యక్షు లుగా నన్ను ఎన్నిక చేసిన యళ్లటూరి శ్రీనివాస రాజు కి కృత్షతలు నా పైన ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టు కుంటానని, జనసేన బలోపేతనికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# మాజీ సర్పంచ్ మృతికి సంతాపం తెలిపిన తెదేపా నాయకులు



ఖాజీపేట మేజర్ న్యూస్: ఖాజీపేట మండలం మిడుతూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దొడ్డవాండ్ల వెంకటపతి (75) మృతికి తెలుగుదేశం పార్టీ నాయ కులు సంతాపం వ్యక్తం చేశారు. గ్రామస్తుల వివరాల ప్రకారం జ్వరంతో బాధపడు తున్న వెంకట పతి రెండు రోజులుగా ఎండలు ఎక్కువగా వడంతో వడదెబ్బ కార ణంగా మృతి చెందారని మృతుడు వెంకటపతికి భార్య కుమారుడు ఉన్నారని తెలిపారు. వెంకటపతి మృతి విషయం తెలిసి మైదుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు శ్రీనివాసులు (మిల్లు శ్రీను) మరియు తెలుగుదేశం నాయకులు వెంకటపతి మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వెంకటపతి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వెన్నపూస ఓబుల్ రెడ్డి, ఇట్టెం శ్రీరాములు యాదవ్, అంకల్ యాదవ్ పాల్గొన్నారు

# వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలు చేస్తాం

## ఉమ్మడి పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఎన్డీఏ కూటమి అధికారంలోకి రాగానే ఏపీలో వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలు చేస్తా మని మదనపల్లె నియోజక వర్గం ఉమ్మడి పార్టీల అభ్యర్థి షాజహాన్ బాషా హామీ ఇచ్చారు. పట్టణంలోని ఎన్వీఆర్ కళ్యాణ మండపం నందు శనివారం జరిగిన కార్యక్రమంలో వీఆర్ఎస్ఎస్ వ్యవస్థాపకుడు అధ్యక్షులు పొదల నరసింహులు మరియు రాష్ట్రీయ వాల్మీకి ధర్మ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు మేకల విజయ్ మోహన్ తదితరులు షాజహాన్ బాషా సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ టిడిపీ కండువా కప్పి జహ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా షాజహాన్ బాషా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాల్మీకులను నయవంచన చేసిందన్నారు. సీఎం జగన్మోహన్ రెడ్డి వాల్మీకులకు చేసింది శూన్యమన్నారు. వాల్మీకుల అభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని,ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ అమలు చేస్తామన్నారు. 100 వాల్మీకి కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. అనంతరం పొదల నరసింహులు, మేకల విజయ మోహన్,పూలకుంట్ల హరి బాబు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే వాల్మీకులకు న్యాయం జరుగుతుం దన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి షాజహాన్ బాషా సమక్షంలో టిడిపిలో చేరడం ఆనందంగా ఉందన్నారు. వాల్మీకులకు ఎస్టీ రిజర్వేషన్ సాధనే తమ అంతిమ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షు లు శ్రీరామ్ చినబాబు, సర్పంచ్ మండ్యం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పురావస్తు శాఖ పరిశోధకులు పి.నగేష్‌కు వైవియూ డాక్టరేట్



కడప వైవీ యూ మేజర్ న్యూస్:యోగి వేమన విశ్వవిద్యాల యం చరిత్ర, పురావస్తు శాఖ పరిశోధక విద్యార్థి పి.నగేష్ కు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పీహెచ్డీ) డిగ్రీ అవార్డు వైవీయూ ప్రదా నం చేసింది. ఆ శాఖ ప్రొఫెసర్ కంకణాల గంగ య్య పర్యవేక్షణలో "అనంతపురం జిల్లాలో రాక్ ఆర్ట్" పై పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని విశ్వవి ద్యాలయానికి సమర్పించారు. వైవీయూ వైస్ ఛాన్సర్ ప్రొఫెసర్ చింతా సుధాకర్మార్గదర్శకం మేరకూ నియమితులైన పరిశోధకుల బృందం పి నగేష్ సమర్పించిన థీసిస్ ను అధ్యయనం చేసి డాక్టరేట్ కు అర్హత ఉందంటూ నిర్ణయిం చారు. ఆ మేరకు వై వి యు పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ ఎన్ ఈశ్వర రెడ్డి పరిశోధకుడు నాగేష్ కు డాక్టరేట్ నోటిఫికేషన్ ప్రకటించారు. నగేష్ రాసిన పరిశోధన పత్రాలు పలు జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. డాక్టరేట్ గ్రహీతను వైవియు విసి ఆచార్య చింతా సుధాకర్, కుల సచివులు ఆచార్య వైపి వెంకటసుబ్బయ్య, ప్రిన్సిపల్ ఎస్. రఘునాథరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ ఆచార్య షావల్లీ ఖాన్, చరిత్ర, పురావస్తు శాఖ అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను అభినందించారు

# ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ పరీక్ష ఫలితాలు విడుదల



కడప ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ యోగి వేమన విశ్వవిద్యాలయం ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ఎమ్మెస్సీ 1,3,5,7 సెమిస్టర్ల పరీక్ష ఫలితాలను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ కులసచివులు ఆచార్య వై.పి. వెంకటసుబ్బయ్య, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ ఎన్ .ఈశ్వర్ రెడ్డి తో కలిసి తన ఛాంబర్‌లో శనివారం ఉదయం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య చింతా సుధాకర్ మాట్లాడుతూ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, ఎర్త్ సైన్స్ పరీక్షలు జనవరి మాసంలో జరిగాయని తెలిపారు. ఎర్త్ సైన్స్ మొదటి సెమిస్టర్ లో 86.67 శాతం మూడో సెమిస్టర్ లో వంద శాతం, 5వ సెమిస్టర్ లో వంద శాతం, 7వ సెమిస్టర్ లో వంద శాతం, ఫలితాలు వచ్చాయన్నారు. ఐదేళ్ల ఎంఎస్సీ బయోటెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్ పరీక్ష ఫలితాల్లో మొదటి సెమిస్టర్ లో 92శాతంమూడు,ఐదు సెమిస్టర్లలో వంద శాతం,7వ సెమిస్టర్ లో 82.35 శాతం ఫలితాలు వచ్చాయన్నారు. ఈ సందర్భంగా పరీక్షల విభాగాన్ని వంద శాతం ఫలితాలు సాధించిన ఆయా శాఖలను వీసీ అభినందించారు. ఫలితాలు విడుదల కార్యక్రమంలో అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, డాక్టర్ గంగయ్య, ప్రొఫెసర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యా విధానాన్ని అమలులోకి తేవాలి

కలసపాడుమేజర్ న్యూస్ : ప్రస్తుతమున్న ఉన్న విద్యా విధానం కంటే పూర్వ విద్యా విధానాన్ని సరికొత్త రీతిలో అమలు చేసి అభివృద్ధి వైపు నడిపిం చడమే మా ఎన్జీవో యొక్క ప్రధాన లక్ష్యమని ఎస్ ఎస్ ఏ ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా కోఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం కలసపాడు మండలంలోని లింగారెడ్డి పల్లి గ్రామ సచివాలయ పరిధిలో ఉన్న హృదయ పేట అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. మొదట విద్యార్థుల యొక్క ప్రవర్తన పరిశీలన గమనించి, వారికి అర్థమవరీతిలో విద్యా విధానాన్ని బోధించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ,వర కుమారి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రియల్ టర్ పై హత్యాయత్నంకు పాల్పడ్డ ఇద్దరు అరెస్ట్

## మదనపల్లి టూ టౌన్ సిఐ యువరాజు



మదనపల్లె క్రైమ్ మేజర్ న్యూస్ : మదనపల్లెలో రియల్టర్ ఎన్. శ్రీనివాసులు రెడ్డిని కత్తులతో పొడచి, కొడవలితో నరికి హత్యా యత్నానికి పాల్పడిన వారిని శనివారం టూ టౌన్ పోలీసులు అరెస్టుచేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి సీఐ యువరాజు, ఎస్ఐ వెంకట సుబ్బయ్య మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లె మండలంలోని కొండా మరి పల్లి పంచాయతీ, ఇసుకనూతుపల్లిలోని టిఎన్ఆర్ కాలనీలో కాపురం ఉంటున్న ఎన్.రమణరెడ్డి, అతని కొడుకు మనోజ్ కుమార్ రెడ్డి, కొంత కాలంగా ఇంటిస్థలం కోసం సీటీఎం రోడ్డులో వుండే రమణారెడ్డి తమ్ముడు ఎన్.శ్రీనివాసులు రెడ్డి(50) తో గొడవ పడుతున్నారు. ఈ విషయమై మే1న అన్నదమ్ములు ఇద్దరు గొడవపడ్డారు ఈ గొడవ తార స్థాయికి చేరడంతో శ్రీనివాసరెడ్డి ఇంటి ముందుకు రాగానే అన్న రమణారెడ్డి రమణారెడ్డి కొడుకు మనోజ్ కుమార్ రెడ్డిని కలిసి శ్రీనివాసన్ రెడ్డి పై కొడవలి కత్తులతో దాడి చేసి అతి దారుణంగా నరికి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం నిందితులు తట్టివారి పల్లి వద్ద ఉండగా శనివారం సాయంత్రం అరెస్టు చేసి స్థానిక కోర్టులో రిమాండ్ నిమిత్తం హాజరు సి ఐ యువరాజు, ఎస్ఐ వెంకట సుబ్బయ్యలు తెలిపారు.